ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 10 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 24 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## భారత్‌తో కలిసి పనిచేస్తాం



### బ్రిటిష్ వారి కంటే బీజేపీ నేతలు

# ప్రమాదకారులు

## వారిని తరిమికొట్టినట్లుగా దేశంలో బీజేపీని ఓడిద్దాం

-తెలంగాణలో ఆ పార్టీని అడుగు పెట్టనివ్వం
-గాడ్సే ఆలోచనల వ్యాప్తికి ప్రయత్నిస్తున్న మోదీ
-ఆయనపై వ్యతిరేకంగా రాహుల్ ఆధ్వర్యంలో పోరాడదాం
-పటేల్‌తో తెలంగాణకు స్వాతంత్ర్యం.. సోనియాతో రాష్ట్రం
-తెలంగాణలో కులగణన చేసి చూపించాం
-25 లక్షల మందికి 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
-ఏఐసీసీ విస్తృత సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్
-14న 423 మందికి నియామక పత్రాలు అందించనున్న సీఎం.. నీటిపారుదల శాఖలో భర్తీ



**హైదరాబాద్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (అక్షరం న్యూస్):** బీజేపీ నేతలు.. బ్రిటిష్ వారికంటే ప్రమాదకారులని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు అందరూ ఒక్కటై బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టినట్లుగానే.. ఇప్పుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో అందరం ఒక్కటై దేశవ్యాప్తంగా బీజేపీని ఓడగొడదామని పిలుపునిచ్చారు. మోదీ పరివారంపై పోరాటానికి అందరమూ సిద్ధంగా ఉందామన్నారు. బీజేపీని ఓడించే బాధ్యతను దేశ వ్యాప్తంగా ఉన్న గాంధేయవాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. తాము తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అడుగు పెట్టనివ్వబోమని ప్రకటించారు. బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### హైదరాబాద్-అమరావతి.. గ్రీన్‌ఫీల్డ్ హైవైకి

# గ్రీన్ సిగ్నల్

-తెలంగాణ ఆర్ఆర్ఆర్ నిర్మాణం వేగవంతం
-శ్రీశైలం కారిడార్‌కు త్వరలో ఆమోదం
-హైదరాబాద్-కల్వకుర్తి విస్తరణ ప్రారంభం
-ఈ ఏడాదే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ
-ఆంధ్రప్రదేశ్‌లోనూ పలు ప్రాజెక్టులకు ఓకే
-విభజన అంశాల పరిష్కారానికి ఇరు
-రాష్ట్రాల అధికారుల భేటీలో కేంద్రం నిర్ణయం
-తదుపరి భేటీలో పోలవరం, విద్యాసంస్థలు, ఏపీలో గ్రేహౌండ్స్ ఏర్పాటుపై చర్చ



**హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షరం న్యూస్):** హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను వేగంగా పూర్తిచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ హైవే నిర్మాణానికి సమగ్ర ప్రాజెక్టు రూపకల్పన చేసి.. సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర రహదారులు-ఉపరితల రవాణా శాఖకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలను వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో గత నెల కేంద్ర హోంశాఖ నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఆ మేరకు పనులను వేగవంతం చేయాలని వివిధ మంత్రిత్వ శాఖలకు ఆదేశాలు జారీ అయినట్లు

# హెచ్‌సీయూకే అత్యధిక భూములు

-మిగిలింది 1630 ఎకరాలు.. అయినా సెంట్రల్ వర్సిటీల్లో టాప్
-పాత తరం వర్సిటీలకు భారీగా భూ కేటాయింపులు.. కొత్త తరం వర్సిటీలకు 150-500 ఎకరాలే
-భారీగా భూములున్న సెంట్రల్ వర్సిటీల్లో వినియోగం తక్కువే!.. 25 శాతానికి మించి వాడుకోని వైనం
-విద్యార్థుల సంఖ్యకు, విస్తీర్ణానికి పొంతనే లేదు.. సెంట్రల్ వర్సిటీ ఏర్పాటుకు 500 ఎకరాలు చాలన్న యూజీసీ
-రాష్ట్రంలో జేఎన్‌టీయూహెచ్, ముఖ్యమంత్రి రేవంత్ చదివిన జేఎన్ఏఎఫ్ఏయూలకు సొంత భూమే లేదు!
-లీజు భూమిలోనే కొనసాగుతున్న ఆ రెండు విశ్వవిద్యాలయాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షరం న్యూస్):** కేంద్రీయ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ఎంత భూమి కావాలి? పరిపాలనా భవనాలు, డిగ్రీ, పీజీ, డాక్టరేట్ కోర్సులకు అవసరమైన తరగతి గదులు, హాస్టళ్లు, మెస్‌లు, పరిశోధన విభాగాలు.. ఇలా అన్నింటినీ ఏర్పాటు చేసేందుకు ఎంత భూమి అవసరమవుతుంది?.. అంటే గతంలో నిర్దిష్టమైన ప్రమాణాలేమీ లేవు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) భూములు, వాటిని ఆనుకుని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఆందోళనలు నడుస్తున్న నేపథ్యంలో అసలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు (సెంట్రల్ వర్సిటీలు) దేశంలో ఎన్ని ఉన్నాయి? అవి ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి? అన్న




### నేరాల నియంత్రణలో తెలంగాణ

# పోలీసులు టాప్

## ప్రజల భద్రత, రక్షణలోనూ దేశంలోనే మొదటి స్థానం: డీజీపీ

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రజల భద్రత, రక్షణ, నేరాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచిందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసుశాఖ 18 పతకాలను సాధించి గొప్ప పేరు సాధించిందన్నారు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.బుధవారం రెడ్ హిల్స్‌లో 'ఇన్నోవేషన్ ఫర్ బెటర్ విజిలెన్స్ అండ్ పబ్లిక్ సేఫ్టీ ఇన్ ద స్టేట్' అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హింసాత్మక సంఘటనలు తలెత్తితే 100, 112, 911 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని.. ఆన్‌లైన్ మోసాలు, ఖాతాల నుంచి సొమ్ము పోగొట్టుకుంటే 1930కి ఫిర్యాదు చేయాలని అన్నారు.




# పెద్దపల్లిలో విషాదం.

## పిల్లలను చంపి మహిళ ఆత్మహత్య



# బీజేపీది నకిలీ జాతీయవాదం

**కాంగ్రెస్ జాతీయవాదం ప్రజలను ఏకం చేస్తే.. బీజేపీ సమాజాన్ని విభజిస్తోంది**

**సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకుంటాం**

**అహ్మదాబాద్ ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ తీర్మానం**

అహ్మదాబాద్, ఏప్రిల్ 9: జాతీయవాదం అంటే కాంగ్రెస్ దృష్టిలో ప్రజలను ఏకం చేసేదని.. బీజేపీ-ఆర్ఎసఎసల నకిలీ జాతీయవాదం పక్షపాతంతో ప్రజలను విభజించేదని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. అవి స్వార్థపూరిత అధికారం కోసం కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించింది. రాజ్యాంగాన్ని రక్షించేది తామేనని, దేశ సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు పోరాటం చేస్తామని తెలిపింది. ఈ మేరకు బుధవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశంలో 'న్యాయపథం' పేరిట కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. "దేశంలో మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి. ముస్లింలు, క్రిస్టియన్లలో చాలా మంది భయంతో బతుకుతున్నారు. ఇది దారుణమేకాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా. వక్ఫ్ బోర్డుల చట్టానికి సవరణలు, చర్చిల భూములను లక్ష్యంగా చేసుకోవడం, మతపరమైన ప్రాంతాల వద్ద



## బ్రిటిష్ వారి కంటే బీజేపీ నేతలు

# ప్రమాదకారులు

"సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మించిన ఈ గుజరాత్ గడ్డపై నుంచి చెబుతున్నా. తెలంగాణ గడ్డపై బీజేపీని అడుగు పెట్టనివ్వం. వారిని అడ్డుకుంటాం. అందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకెళ్లాలి. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు రాలేదు. జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ మాకు నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారన్నారు. గుజరాత్ ప్రజలకు పటేల్‌తో వారసత్వ బంధం ఉండొచ్చు. కానీ, తెలంగాణ ప్రజలకు ఆయనతో హృదయ బంధం ఉంది. తెలంగాణ ప్రజలకు పటేల్ స్వాతంత్ర్యం ప్రసాదిస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్నే ఇచ్చారు" అని రేవంత్ అన్నారు. సోనియాగాంధీని 'తెలంగాణ మాత' అని సంబోధించారు.

గాడ్సే ఆలోచనల వ్యాప్తికి మోదీ ప్రయత్నం...

దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ 30 ఏళ్లపాటు అనేక పోరాటాలు నిర్వహించినా.. వారు ఏనాడూ ఆయనపై లాఠీ ప్రయోగం చేయలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలు తిరగకుండానే గాడ్సే, అతని వారసులు గాంధీజీపై తూటాను ప్రయోగించి హత్య చేశారన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో విభజన రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంటే.. మోదీ మాత్రం గాడ్సే ఆలోచనా విధానాన్ని దేశంలో వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు, మణిపూర్ అల్లర్లు మోదీ గ్యారెంటీలు అని, నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు 15 నెలలపాటు ఆందోళనలు చేసినా.. మోదీ కనికరించలేదని విమర్శించారు. మణిపూర్‌లో మంటలు రాజేసి.. దేశ మూలవాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చి 11 ఏళ్లు గడిచిందని, ఆ లెక్కన ఈ పాటికే 20 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించి ఉండాలని అన్నారు. కానీ, మోదీ, అమిత్‌షాలకు ఉద్యోగాలు వచ్చాయే తప్ప.. యువతకు 2 కోట్ల ఉద్యోగాలు మాత్రం రాలేదన్నారు.

తెలంగాణలో రాహుల్ హామీలను నెరవేర్చాం..

కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ.. జాతీయ జనగణన, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళా సంక్షేమంపై వాగ్దానాలు చేశారని రేవంత్ అన్నారు. తెలంగాణలో పాదయాత్ర సందర్భంగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల మేరకు రుణాలను మాఫీ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ వాగ్దానం మేరకు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణాలను మాఫీ చేశామని తెలిపారు. కులగణన కూడా చేసి చూపించామన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణనను రాహుల్‌గాంధీ పార్లమెంటులో లేవనెత్తుతారన్న భయంతోనే ఆయనకు మోదీ మైక్ ఇవ్వలేదని ఆరోపించారు. కాగా, దేశ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో మరణించిన కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ విస్తృత సమావేశం నివాళులర్పించింది. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి పీసీసీ మాజీ అధ్యక్షులు డి.శ్రీనివాస్, నర్సారెడ్డి, ఏఐసీసీ సభ్యులుగా పని చేసిన ఇంద్రసేనారెడ్డి, టి.నాగయ్య మృతికి సంతాపం ప్రకటించి.. నివాళులర్పించింది. రెండు రోజులపాటు జరిగిన సీడబ్ల్యూసీ, ఏఐసీసీ విస్తృత సమావేశంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీడబ్ల్యూసీ ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఏఐసీసీ సభ్యులు తదితరులు మొత్తం కలిసి 41 మంది పాల్గొన్నారు.

తమిళిసై తండ్రి మృతికి సీఎం రేవంత్ సంతాపం

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై తండ్రి.. తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సాహితీవేత్త కుమారి అనంతన్(హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల సీఎం రేవంత్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పుణికి పుచ్చుకున్న దేశ భక్తుడు, అయిన అనంతన్ మరణం బాధాకరమన్నారు. తమిళసై, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# హెచ్‌సీయూకే అత్యధిక భూములు

విషయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 57 కేంద్రీయవిశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అయితే, ఒక సెంట్రల్ వర్సిటీకి ఎంత స్థలం ఉండాలన్న చర్చ హెచ్‌సీయూ విషయంలో జరిగినంతగా ఎప్పుడూ, ఎక్కడా జరగలేదేమో! దేశంలో గతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ యూనివర్సిటీలు 1000, 1500 ఎకరాలకు పైబడి కూడా ఉన్నాయి. బనారస్ హిందూ యూనివర్సిటీ ప్రధాన క్యాంపస్ 1300 ఎకరాల్లో ఉంది. 1974లో ఏర్పాటు చేసిన హెచ్‌సీయూకి తొలుత 2324 ఎకరాలు కేటాయించారు. అందులో పలు సంస్థలకు భూములు ఇచ్చారు. ప్రస్తుతం వర్సిటీ 1630 ఎకరాల్లో ఉంది. ఇంత భూమి ఉన్న సెంట్రల్ వర్సిటీ దేశంలో మరొకటి లేదు. అయితే ఆ తర్వాత కాలంలో ఏర్పాటు చేసిన వర్సిటీలకు క్రమంగా భూ కేటాయింపులు తగ్గిపోయాయి. 2009లో కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన వాటికి తక్కువ విస్తీర్ణమే ఉంది. ఈ చట్టం ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 19 వర్సిటీలను ఏర్పాటు చేశారు. అప్పటికే కళాశాలలుగా ఉన్న కొన్నింటిని కేంద్రీయ వర్సిటీలుగా మార్చారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం 151 ఎకరాల్లో ఉండగా, జామియా మిల్లియా ఇస్లామియా వర్సిటీ 254 ఎకరాల్లో ఉంది. అసలు సెంట్రల్ వర్సిటీల ఏర్పాటుకు ఎంత భూమి ఉండాలి? అన్నదానిపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఒక కమిటీని నియమించగా.. కొన్ని సిఫారసులతో నివేదిక ఇచ్చింది. దాని ప్రకారం సెంట్రల్ వర్సిటీకి 500 ఎకరాలుంటే సరిపోతుంది. రాష్ట్ర వర్సిటీలకు ఆయా రాష్ట్రాల చట్టాలను బట్టి భూ కేటాయింపు ఉంటుందని తెలిపింది.

వినియోగిస్తున్న భూమి ఎంత?

విశ్వవిద్యాలయాలకు ఉన్న భూమిలో ఎంత మేరకు వినియోగించుకుంటున్నాయన్నది చర్చనీయాంశంగా మారింది. చాలా సెంట్రల్ వర్సిటీలు తమకున్న భూమిలో 25-30 శాతానికి మించి ఉపయోగించుకోవడం లేదు. ఫలితంగా ఆ భూముల్లో అడవిలాంటి వాతావరణం ఏర్పడి, జంతుజాలాలకు ఆవాసంగా మారుతున్నాయి. బనారస్ హిందూ వర్సిటీకి 1300 ఎకరాలుండగా.. అందులో వినియోగంలో ఉన్నది 25 శాతం లోపే! హెచ్‌సీయూకు ఉన్న 1630 ఎకరాల్లో భవనాలు, తరగతి గదులు, హాస్టళ్లు, ల్యాబ్‌లు ఇలాంటి వాటన్నింటికీ కలిపి ఉపయోగిస్తున్నది 25 శాతం లోపేనని అంచనా. జేఎన్‌యూ, అలీగఢ్ ముస్లిం వర్సిటీలదీ దాదాపు ఇదే పరిస్థితి. ఆయా వర్సిటీలను స్థాపించి దశాబ్దాలు గడుస్తున్నా.. అందుబాటులో ఉన్న భూమి వినియోగం భారీగా పెరిగిన దాఖలాల్లేవు. విశ్వవిద్యాలయాలకు కేటాయించిన భూమిలో వినియోగం చాలా తక్కువగా ఉందని యూజీసీ నిపుణుల కమిటీ కూడా పేర్కొంది.

విద్యార్థుల సంఖ్యకు, విస్తీర్ణానికి పొంతన లేదు..

కేంద్రీయ విశ్వవిద్యాలయాల విస్తీర్ణం విద్యార్థుల సంఖ్యను బట్టి ఉండాలన్న ప్రమాణాలు కూడా ఏమీ లేవు. ఉదాహరణకు 1000 ఎకరాల్లో ఉన్న జేఎన్‌యూలో 8800 మంది విద్యార్థులుంటే.. 600 ఎకరాలున్న అసోం సెంట్రల్ వర్సిటీలో 10 వేల మంది ఉన్నారు. 300 ఎకరాల్లో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ సౌత్ బిహార్‌లో 4000 మంది విద్యార్థులుంటే.. అంతకు ఐదున్నర రెట్ల విస్తీర్ణంలో ఉన్న హెచ్‌సీయూలో ఉన్నది 5000 మందే. 655 ఎకరాల్లో ఉన్న గురు ఘాసీదాస్ విశ్వవిద్యాలయంలో 8256 మంది ఉన్నారు. ఇక్కడ కూడా హెచ్‌సీయూ కంటే ఎక్కువ మందే ఉండడం గమనార్హం. అంటే విద్యార్థుల సంఖ్యకు, భూమికి పొంతనే లేదన్నమాట!

యూజీసీ నివేదిక ఏం చెప్పింది?

ఉన్నత విద్యా సంస్థలకు భూ కేటాయింపులపై యూజీసీ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ 2024లో నివేదిక ఇచ్చింది. అందులో ఏ తరహా వర్సిటీలకు ఎంత భూమి ఉండాలో సిఫారసు చేసింది. సెంట్రల్ వర్సిటీలకు 500 ఎకరాలు అవసరమని చెప్పింది. రాష్ట్రాల పరిధిలో ఏర్పాటు చేసే వర్సిటీలకు భూ కేటాయింపు స్థానిక చట్టాలను బట్టి ఉంటుందని, ప్రైవేటు వర్సిటీల విషయంలోనూ రాష్ట్ర చట్టాల నిబంధనలే వర్తిస్తాయని పేర్కొంది. డీమ్డ్ వర్సిటీల విషయంలోనూ పలు సూచనలు చేసింది. జాతీయ విద్యా విధానం-2020 మేరకు రాష్ట్ర స్థాయి వర్సిటీలకు కనీసం 20 ఎకరాలు ఉండాలంది. ఆయా వర్సిటీల్లో కనీసం 3000 మంది విద్యార్థులు ఉండాలని తెలిపింది. అదే సమయంలో మెట్రోపాలిటన్ నగరాలు, కొండ ప్రాంతాల్లో వర్సిటీల ఏర్పాటుకు 10 ఎకరాలు ఉండాలని, మరో 3 ఎకరాలు ఖాళీ స్థలం ఉండాలని సూచించింది. పచ్చదనం కోసం కూడా కొంత భూమి ఉండాలని, అది కూడా 3 ఎకరాల వరకు ఉండొచ్చని తెలిపింది. ఓపెన్ యూనివర్సిటీలకు 5 ఎకరాలు ఉండాలని సూచించింది.

2014 నాటి కేంద్ర ఉత్తర్వుల ప్రకారం..

ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్‌ఐటీల ఏర్పాటుకు ఎంత భూమి అవసరం? ప్రస్తుతం ఎంత కేటాయించాల్సి వస్తోంది? అనే అంశాలపై 2014 అక్టోబరులో కేంద్ర ఉన్నత విద్యా సంస్థలకు భూ కేటాయింపులను నిర్ణయించే కమిటీకి కేంద్ర ప్రభుత్వం పలు సూచనలు చేసింది. దాని ప్రకారం ప్రస్తుతం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)కి 100 ఎకరాలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎసఈఆర్)లకు 200 ఎకరాలు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లకు 300 ఎకరాలు అవసరమవుతున్నట్లు తెలిపింది. అలాగే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), సెంట్రల్ వర్సిటీల ఏర్పాటుకు 500 ఎకరాలు అవసరం ఉండగా.. ఆ స్థాయిలో భూములు లభించడం లేదని పేర్కొంది. పెద్దఎత్తున భూములు సేకరించడం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కష్టతరంగా మారిందనే విషయాన్ని ప్రస్తావించింది. ఫలితంగా అనేక కేంద్ర ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపింది. కాగా, కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలంటే దాదాపు 500 ఎకరాలు అవసరమవుతుందని గతంలో రాజ్యసభలో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు నాటి కేంద్ర మంత్రి రమేశ్ పోఖ్రియాల్ సమాధానం ఇచ్చారు. అయితే స్థానిక పరిస్థితులను బట్టి కొన్ని సందర్భాల్లో భూ పరిమాణంలో మార్పులుంటాయని కూడా చెప్పారు.

కొన్ని వర్సిటీలకు ప్రత్యేకంగా భూముల్లేవ్..

దేశంలో మొత్తం 57 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఉండగా వాటిలో కొన్నింటికి ప్రత్యేకంగా భూముల్లేవు. ఉదాహరణకు ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కూడా సెంట్రల్ వర్సిటీయే. కానీ, దీనికి ప్రత్యేకంగా భూమి లేదు. ఓయూ ప్రాంగణంలోనే ఇది కూడా ఉంది. అన్ని కోర్సులు, విభాగాలు లేకపోవడం.. కేవలం భాషలు నేర్చుకునేందుకే దీన్ని ఏర్పాటు చేయడంతో ప్రత్యేకంగా భూమిని కేటాయించలేదు. ఇలాంటివి కాకుండా అన్ని విభాగాలు, కోర్సులు ఉన్న సెంట్రల్ వర్సిటీల్లోనూ 23 వర్సిటీలు 500 ఎకరాలు, అంతకంటే తక్కువ విస్తీర్ణంలోనే ఉన్నాయి.

ఆ 2 వర్సిటీలకు సొంత స్థలం లేదు!

రాష్ట్రంలోని కొన్ని ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీలు లీజు భూముల్లోనే నడుస్తున్నాయి. కొన్నింటికి భారీగా భూములుండగా.. మరికొన్ని లీజు స్థలాల్లోనే కొనసాగుతున్నాయి. జేఎన్‌టీయూహెచ్‌ను కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో 88 ఎకరాల బోర్డు స్థలాన్ని లీజుకు తీసుకొని ప్రారంభించారు. వర్సిటీ ఏర్పడి 50 ఏళ్లయినా సొంత భూమి సమకూరలేదు. అదేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి చదువుకున్న జేఎన్‌ఏఎఫఏయూ (జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ)కి కూడా సొంత భూమి లేదు. మాసబ్‌ట్యాంక్‌లోని ఈ యూనివర్సిటీ పర్యాటక శాఖకు చెందిన ఐదెకరాల్లో లీజు పద్ధతిలో కొనసాగుతోంది. కేవలం ఐదెకరాలే ఉండడంతో విద్యార్థుల హాస్టళ్లకు స్థలం లేకుండా పోయింది. ఈ యూనివర్సిటీకి అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 10 ఎకరాలు కేటాయిస్తూ గత సెప్టెంబరులో ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీనిపై అంబేడ్కర్ వర్సిటీ సిబ్బంది నిరసనలు తెలపడంతో ఆ ప్రక్రియ ముందుకెళ్లలేదు.

# బీజేపీది నకిలీ జాతీయవాదం

ఉద్దేశపూర్వక ప్రదర్శనలు వంటివి వ్యూహాత్మకంగా సాగుతున్నాయి. మతం, భాష, ప్రాంతం ఆధారంగా విభజన జరుగుతోంది. కానీ భారతీయ సాంప్రదాయమైన లౌకికత్వానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది. మా మార్గం సుస్పష్టం.. 'విద్వేషాన్ని వీడాలి.. దేశాన్ని ఐక్యం చేయాలి" అని తీర్మానంలో పేర్కొంది.

అందరికీ న్యాయమే జాతీయ వాదం..

"అణచివేతకు గురైనవారి హక్కులను కాపాడటమే కాంగ్రెస్ సిద్ధాంతం. దురదృష్టవశాత్తూ నాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు ఇప్పుడు జాతీయవాదం గురించి మాట్లాడుతున్నారు. భారత్ లౌకిక దేశంగా ఉంటుందని సర్దార్ పటేల్ ఆనాడే స్పష్టం చేశారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ప్రత్యేకత. ప్రాంతం, కులం, మతం, భాష ఆధారంగా వివక్ష ఉండకూడదనేదే కాంగ్రెస్ సిద్ధాంతం. దానికి కట్టుబడి ఉంటాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్ ప్లాన్ కోసం కేంద్రంలో చట్టం చేస్తాం. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం" అని కాంగ్రెస్ తెలిపింది. బీజేపీ ప్రభుత్వంలోని నేతలు వ్యక్తిగత ప్రతిష్ఠ, స్వప్రయోజనాల కోసం భారత విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టారని, బలహీనమైన నాయకత్వంతో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని కాంగ్రెస్ ఆరోపించింది.

న్యాయవ్యవస్థకు జవాబుదారీతనం కావాలి

"దేశంలో ప్రతి వ్యవస్థను బలంతోనో, ప్రలోభంతోనో, అధికారంతోనో లొంగదీసుకోవడం సాధారణమైపోయింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నోట్ల కట్టలు బయటపడటం అప్రమత్తం కావాల్సిన అంశం. దేశంలో న్యాయ వ్యవస్థ స్వతంత్రత దెబ్బతినకుండా చూస్తూనే.. దాని జవాబుదారీతనం పెంచే వ్యవస్థ అత్యవసరం" అని కాంగ్రెస్ తీర్మానంలో అభిప్రాయపడింది. "జీఎస్టీ ఆదాయంలో వాటాను తగ్గిస్తూ రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనం చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక పేరిట సమాఖ్య వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నారు" అని ఆరోపించింది. మరోవైపు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఆ రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ ప్రత్యేకంగా మరో తీర్మానం చేసింది.

నిచేయకుంటే తప్పుకోండి: ఖర్గే

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని, తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించని నేతలు తప్పుకుంటే మంచిదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరించారు. పార్టీలో జిల్లా అధ్యక్షుల అధికారాలు, బాధ్యతలు పెరగనున్నాయని.. అందుకే వారి ఎంపికలో కఠినంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించనున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైనవారు ఏడాదిలోపు జిల్లా స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జిల్లా అధ్యక్షులను భాగస్వామ్యం చేయనున్నట్టు తెలిపారు. ఈవీఎంలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయని. అభివృద్ధి చెందిన దేశాలు కూడా తిరిగి బ్యాలెట్ పేపర్లకు మళ్లాయని ఖర్గే చెప్పారు. మన ఎన్నికల సంఘం మాత్రం ఈ విషయాన్ని గుర్తించదని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగేలా మోదీ సర్కారు ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ వల్ల దేశంలో రిజర్వేషన్లకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కాగా, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ మాట్లాడుతూ.. ప్రజల భవిష్యత్తుకు కాంగ్రెస్ ఆశాదీపంగా ఉండాలని సూచించారు.

## హైదరాబాద్-అమరావతి.. గ్రీన్‌ఫీల్డ్ హైవైకి

# గ్రీన్ సిగ్నల్

అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ భేటీలోని ముఖ్యాంశాలు..

హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేను వేగంగా పూర్తిచేయాలి

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగం అలైన్‌మెంట్ పూర్తయింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తుది దశలో ఉంది. మరో నాలుగు నెలల్లో డీపీఆర్ పూర్తవుతుంది. ఇప్పటికే టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ టెండర్ ఖరారయ్యాక.. దక్షిణ భాగం అలైన్‌మెంట్, డీపీఆర్ ప్రక్రియను ప్రారంభిస్తారుహైదరాబాద్-శ్రీశైలం నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ అలైన్‌మెంట్ పూర్తయింది. అది ఆమోద దశలో ఉందని కేంద్ర హోంశాఖ తెలిపిందిహైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ కూడా ప్రారంభమైందిహైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి అంశాలు పరిష్కారం అయ్యాయని అధికారులు వివరించారు
హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణను త్వరలో పూర్తిచేయాలని కేంద్ర హోంశాఖ అధికారులను ఆదేశించిందికాజీపేటలో రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీని ఈ ఏడాది డిసెంబరు నుంచే ప్రారంభించాలని నిర్ణయించారుతెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల విస్తరణకు కూడా చర్యలు ప్రారంభించామని రైల్వే అధికారులు తెలిపారుఖమ్మంలో స్టీల్‌ప్లాంట్ సాధ్యం కాదని తేలినందున.. ప్రైవేటు సంస్థలతో కలిసి స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు విషయాన్ని పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించిందితెలంగాణకు సంబంధించిన నిధులపై నీతి ఆయోగ్‌తో చర్చించాలని హోంశాఖ అధికారులకు సూచించింది.

ఏపీలో ప్రాజెక్టులు

ఏపీలో ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు ఆమోదం లభించింది. మరో రిఫైనరీని ఏర్పాటుకు ఏపీ చేసిన ప్రతిపాదనను పరిశీలించాల్సిందిగా పెట్రోలియం మంత్రిత్వ శాఖకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీచేసిందివిశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు కారిడార్ ఏర్పాటును పరిశీలించాలని రైల్వే శాఖను హోంశాఖ కోరిందివెనుకబడిన జిల్లాలకు సంబంధించి ఏపీకి మరో రూ.350 కోట్ల గ్రాంట్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారంఅమరావతి రింగ్ రోడ్డును వేగంగా పూర్తిచేయాలని నిర్ణయించిన హోంశాఖ.. ఆ మేరకు రహదారుల శాఖకు ఆదేశాలిచ్చింది
ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం కేంద్రం ఇప్పటికే రూ.135 కోట్లను విడుదల చేయగా, వ్యవసాయ పరిశోధన సంస్థ సౌత్ క్యాంప్‌సను నెలకొల్పాలని ఏపీ చేసిన ప్రతిపాదనను పరిశీలించాలని కేంద్రం నిర్ణయించింది
రెండేళ్లలో విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అప్పటి వరకు తాత్కాలిక కార్యకలాపాలను నిర్వహించాలని రైల్వే బోర్డుకు హోంశాఖ సూచించింది

ఉమ్మడి అంశాలపై.. అటార్నీజనరల్, కాగ్ అభిప్రాయం

విభజన చట్టంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్(ఏపీఎసఎఫసీ)తోపాటు.. 9వ షెడ్యూల్‌లో ఉన్న కార్పొరేషన్లు, కంపెనీలు, 10వ షెడ్యూల్‌లోని సంస్థల విభజనపైనా సమావేశంలో చర్చ జరిగింది. వీటితోపాటు ప్రాజెక్టులు, అప్పుల పంపిణీపై అటార్నీ జనరల్ అభిప్రాయం తీసుకుని, ముందుకు వెళ్లాలని కేంద్రం నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో వివిధ మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ప్రాజక్టు పురోగతిపై కూడా కేంద్రం సమీక్షించింది. ప్రతి రెండు నెలలకోసారి సమావేశమై విభజనకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన నిధుల పంపిణీ విషయంలో పరిష్కారం కోసం కాగ్‌కు లేఖ రాయనుంది. ఉమ్మడి సంస్థల నిర్వహణలపై తెలంగాణకు పెట్టిన ఖర్చును తిరిగి చెల్లించే అంశాన్ని కూడా కాగ్‌కు నివేదించనుంది. తదుపరి సమావేశంలో ఇరు రాష్ట్రాల్లో విద్యాసంస్థలు, ఏపీలో గ్రేహౌండ్స్ ఏర్పాటు, పోలవరంపై చర్చ జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది

# పెద్దపల్లిలో విషాదం.

పెద్దపల్లి, : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈరోజు (బుధవారం) విషాదం ఘటన చోటుచేసుకుంది. ఒక వివాహిత తన మూడేళ్ల బిడ్డకు ఉరి వేసి, ఆపై ఆమే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న లోకా సాహితి రెడ్డి (27), తన కుమార్తె వీతన్య రెడ్డి (3)కి ఉరి వేసి ఆపై తను ఉరివేసుకొని బలవన్మ రణానికి పాల్పడింది.మృతురాలి భర్త వేణుగోపాల్ రెడ్డి ఎల్ఐసీలో పనిచేస్తున్నాడు. కరీంనగర్ జిల్లాలోని వెధిర గ్రామానికి చెందిన సాహితిని నాలుగు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు.ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, సాహిత్య కొంతకాలంగా మానసికంగా బాగాలేదని సమాచారం. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పెద్దపెల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## భారత్‌తో కలిసి పనిచేస్తాం

బీజింగ్, ఏప్రిల్ 9: సరిహద్దుల వద్ద శాంతి, సుస్థిరత నెలకొల్పేందుకు భారత్‌తో కలిసి పనిచేసేందుకు తమ సైన్యం సిద్ధమని చైనా ప్రకటించింది. రెండు దేశాల సైనిక భవిష్యత్ సంబంధాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఝాంగ్ జియావోగాంగ్ స్పందిస్తూ ఈ విషయం చెప్పారు. అత్యంత పురాతన నాగరికతలు కలిగి ఉన్న ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన స్థానాలను ఆక్రమించాయన్నారు. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

## అమెరికాలో 'ఓపీటీ'రద్దుకు చట్టసభలో బిల్లు

**వాషింగ్టన్, ఏప్రిల్ 9:**
అమెరికాలో పని అనుభవాన్ని పొందడానికి విదేశీ విద్యార్థులను అనుమతించే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రాంను తొలగించే బిల్లును అక్కడి చట్ట సభలో ప్రవేశపెట్టారు. దీంతో అక్కడి విదేశీ విద్యార్థుల్లో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ సభ్యుడు పాల్ గోసర్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. 'విద్యార్థి వీసాలపై అమెరికాలో చదువుకునేందుకు వస్తున్న ఏటా లక్ష మంది విదేశీయులు ఓపీటీ కింద నమోదు చేసుకొని విద్యాభ్యాసం అయిపోయాక కూడా ఇక్కడే మూడేళ్ల పాటు ఉంటున్నారు. దురాశపరులైన ఇక్కడి వ్యాపారులు నైపుణ్యం, ఉన్నత విద్యావంతులైన అమెరికన్లను కాదని చవకగా వస్తున్న విదేశీ విద్యార్థులకే ఉద్యోగాలు ఇస్తున్నారు. ఓపీటీ విధానం విదేశీ కార్మికులనే ప్రోత్సహిస్తోంది' అని బిల్లులో పేర్కొన్నారు. అయితే ఈ బిల్లు సెనెట్‌లో ఆమోదం పొందే అవకాశం లేదని, ఈ బిల్లు ఆమోదానికి కావాల్సిన సంఖ్యాబలం రిపబ్లికన్లకు లేదని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు అంటున్నారు.



# సమాజంలో మార్పు సివిల్ సర్వీసెస్ తో సాధ్యం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**10 మందికి సహాయం చేసినప్పుడే మన జీవితానికి సంతృప్తి లభిస్తుంది**
**ధైర్యం, పట్టుదల ఉంటేనే సివిల్స్‌వంటి పరీక్షలను నెగ్గగలం..**
**స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**

సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతోనే సాధ్యమవుతుందని, సివిల్ సర్వీసెస్ ద్వారా మరింత మెరుగ్గా సమాజం మార్పు సాధ్యం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి పబ్లిక్ సర్వీస్ లో పని చేయాలనే ఆలోచనతో సివిల్స్ వంటి ఉన్నతమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మన లక్ష్యాలు, ఆదర్శాలు, ఎవరి కోసం పనిచేయాలని ఈ ఫీల్డ్ ఎంచుకున్నాం వంటి అంశాలను మర్చిపోవద్దని తెలిపారు. మనం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు ఇతరులు ఎదుర్కోకుండా సమాజంలో పది మందికి సహాయం చేసే అవకాశం పబ్లిక్ సర్వీస్ ఉద్యోగులకు అందుతుందని, ఏ రంగంలో లేని సంతృప్తి ఇక్కడ మనకు దొరుకుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మన మేధాశక్తి కన్నా పట్టుదల, ధైర్యం చాలా అవసరమని, ఒకసారి విఫలమైనప్పటికీ ధైర్యంగా మరోసారి ప్రయత్నించాలని కలెక్టర్ తెలిపారు. మన సొంత కారణాలు మాత్రమే మనం విఫలమైనప్పుడు మరోసారి ప్రయత్నించేందుకు అవసరమైన ధైర్యం అందిస్థాయి అని అన్నారు. సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతో సాధ్యం అవుతుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కూడా పోరాడిన తర్వాత మాత్రమే సాధ్యమైందని అన్నారు. మనకు కావాల్సిన మార్పు చేతలతోనే సాధ్యమవుతుందని, మాటలతో సాధ్యం కాదని అన్నారు. మార్పు తీసుకుని వచ్చేందుకు సివిల్ సర్వీసెస్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. సివిల్స్ సర్వీస్ లో పోస్టింగ్ వచ్చిన తర్వాత 10 మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తేనే మన జీవితానికి ఒక సంతృప్తి లభిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు మనకు జీవితంలో పని చేసే అవకాశం లభిస్తుందని, దీనిని బాగా వినియోగిస్తే మనం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యవ్వనంలో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి ధైర్యం, నిజాయితీ గల అధికారులు అవసరమని, ఇక్కడ విద్యార్థులంతా దేశానికి గొప్ప సేవలు చేసే అధికారులుగా పని చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో ర్యాంకర్లకు మెమంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## టిజె జె ఏసి టిడిజె ఏ మండల అధ్యక్షుడిగా తూముల రామకృష్ణ చారి,






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9( అక్షరంన్యూస్)**

రఘునాథపాలెం రైతు వేదికలో మండల దివ్యాంగుల సమావేశం జరిగినది ఇట్టి సమావేశానికి తెలంగాణ దివ్యాంగుణల సేవా సమితి ( టిడిజెసి) చైర్మన్ పి.వి.చలమయ్య ముఖ్య అతిథిగా విచ్చేసినారు వారి సమక్షంలో మండల కమిటీ ఎన్నిక జరిగినది ఇట్టి ఎన్నికకు పరిశీలికులుగా టిజ రాష్ట్ర సలహాదారుడు గడిపూడి భాస్కరరావు, వైస్ చైర్మన్ బాకీ రామకృష్ణ నిర్వహించారు రఘునాథపాలెం టిజె జె ఏసి టిడిజె ఏ మండల అధ్యక్షుడిగా తూముల రామకృష్ణ చారి, సలహాదారుడిగా షేక్ యాకుబ్ మియా, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు శివలాల్, కార్యదర్శిగా బానోత్ బిచ్చ, సహాయ కార్యదర్శి జి.మంగయ్య, కోశాధికారి యం. ఉపేంద్రయ్య, మెంబర్లుగా:పి.నాగరాజు, షేక్. నజియ, బి.లాల్ సింగ్, టి.పవన్ ను ఎన్నిక చేయడం జరిగినది ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి దివ్యాంగుల అందరూ ఆత్మగౌరంతో జీవించాలి అలా జీవించేందుకు సంఘం మీకు ఎంతగానో కృషి చేస్తుంది. త్వరలో గ్రామ కమిటీలు కూడా వేయాలని మీకు ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉంటానని తెలియజేశారు అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు.

# ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**

అనుమానాస్పద పరిస్థితుల్లో మరణానికి గల కారణాలను తెలుసుకోవడం నేర పరిశోధనలో అత్యంత కీలకమని, ఇటువంటి సమయంలో ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక జూబ్లీపురలోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ పని తీరును సైంటిఫిక్ అధికారిణి డా. వి. నాగలక్ష్మీ, జిల్లా కలెక్టర్ కు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాల ద్వారా ఫోక్సో, మహిళలపై నేరాలు, ఇతర నేరాల కేసులలో అవసరమైన ఆధారాలు సులభంగా పరిరక్షించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆడియో, వీడియో సరిగ్గా ఉందా లేదా వంటి అంశాలు కూడా ఫోరెన్సిక్ నివేదికలో బయటపడతాయని, సాంకేతిక ఆధారాలతో కేసులు పరిష్కరించేందుకు ఫోరెన్సిక్ నివేదికలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ అదనపు భవనాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని, మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సైంటిఫిక్ అధికారి కే. సుధాకర్, ఏ.ఓ. నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## రూ. 41.50 లక్షల గంజాయి కాల్చివేత.

**ఐదు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబ డిన గంజాయి దాహనం..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జి ల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని బుధవారం కాల్చివేశారు. ఖమ్మం, ఖమ్మం2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి, ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు. ఈ మేరకు ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జిల్లాలోని తల్లాడ మండలం గోపాలపేటలో ప్రభుత్వ ఆమోదం పొందినవ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



**... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి...**
**అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**

పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు. సీఏ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఏ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఏ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఏ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఎఫ్డివో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి



**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 09 (అక్షరం న్యూస్)**

చొప్పదండి పట్టణంలోని స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి. శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సహకారంతో ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని దీకొండ శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపినారు. సరైన శిక్షణతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చునని అందుకు ఉదాహరణ శ్రీరుతుక్ అని తెలిపినారు.

శ్రీరుతిక్ చురుకైన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థి అని భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్, సమత, లక్ష్మి, వేణు, ఫర్జానా తదితరులు దీకొండ శ్రీరుతిక్ ను అభినందించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులనే అమ్మాలి

**చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 09 (అక్షరం న్యూస్ )**

రానున్న వానాకాలం ఉదేశించి చొప్పదండి మండల ఎరువుల ,విత్తనాల ,పురుగుమందుల డీలర్ల సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డీలర్స్ సీడ్, ఎరువుల,పురుగు మందుల రిజిస్టర్లు అప్డేట్ చేయడం ,నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అమ్మడం , ఎరువులు ఈపోస్ ద్వారా అమ్మడం, గడువు ముగిసిన స్టాక్స్ ఉండకుండా చూసుకోవడం, లైసెన్స్ లు ఎక్సపైరి లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ గంగాధరన్. ప్రియదర్శిని, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు కి అభినందనలు తెలిపిన... బిజెపి పార్టీ తల్లాడ మండల నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 ,తల్లాడ (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కోర్టు నందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ తొండపు వెంకటేశ్వరరావు ని వారి ఛాంబర్ లోకలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. వెంకటేశ్వర రావు తల్లాడ మండల వెంగన్నపేట గ్రామ వాసులు కావటం వారు జిల్లాలోనే అత్యున్నత న్యాయవాదుల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాఎన్నిక కావడం హర్షణీయము అభినందనీయమని తల్లాడ మండలానికి వెంగన్నపేట గ్రామానికి ఖమ్మం జిల్లాకే గర్వకారణమనివారిని కొనియాడుతూ అభినందించినారు ఈకార్యక్రమం లొపాల్గొన్న ఆపతి వెంకట రామారావు గాధ కృష్ణారావు పెరిక కిరణ్ గౌడ్ చల్లా నరేష్ రాయల రమేష్ సంగీతం సాయి చంద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు..**
**వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**

మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు.

ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు.



వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం..**
**అమ్మాయిలను బాగా చదివించాలి..**
**సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం..**
**సారధినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9( అక్షరంన్యూస్)**

ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని



వస్తుందని అన్నారు.మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు పట్ల హర్షం.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన.**
**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 9 / అక్షరం న్యూస్ - : కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మైనింగ్ ను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం 300 ఎకరాల్లో యూనివర్సిటీ ఏర్పాటుకు మంజూరు చేయడంలో విశేష కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడం హర్షనీయమన్నారు. రాష్ట్ర విద్యార్థులు ఇన్నాళ్లు ఎర్త్ సైన్సెస్ కోర్సు చదవాలంటే సెంట్రల్ యూనివర్సిటీలకు వెళ్లాల్సి వచ్చేదని, కొత్తగూడెంలోనే ఈ కోర్సులు అందుబాటులోకి రావడంతో విద్యార్థుల ఇక్కట్లు తీరనున్నాయన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడంతో అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య,ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, వేల సంఖ్యలో యువ శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అడ్మిషన్లతో జిల్లాకు జాతీయస్థాయిలో పేరు రాబోతుందని విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తుతోపాటు కొత్తగూడెం ప్రాంతం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుమ్మల భవిష్యత్తులో




కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇదే విధంగా పాటుపడాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, రాయరాకుల శివ శంకర్, పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ఏప్రిల్ 09 (అక్షరం న్యూస్)**

ఎండలు ముదురుతున్నందున, గిరిజనులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ఆదివాసి గిరిజన గ్రామాలనుండి ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చే గిరిజనుల పట్ల డాక్టర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వారికి సరియైన వైద్యం చేసివడదెబ్బ తగలకుండా మరియు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం మణుగూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్య శాలను, అశ్వాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి వార్డును పరిశీలించి, గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి మెడికల్ ఆఫీసర్లను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. డాక్టర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని ఆస్పత్రికి వచ్చే రోగులను మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య సేవలు అందించాలని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కువ శాతం ఆసుపత్రిలో వడదెబ్బకు సంబంధించిన మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకుని ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా బయటికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అనంతరం అశ్వాపురం మణుగూరు లోని తాహశీల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ రికార్డులను పరిశీలించి నిరుద్యోగులైన గిరిజన యువకులు రాజీవ్ యువ వికాస పథకం కొరకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే యువకులకు సలహాలు సూచనలు ఇచ్చి తప్పులు లేకుండా దరఖాస్తులు పూర్తి చేసి తప్పనిసరిగా ఆన్ లైన్ లో చేయించాలన్నారు. రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తులు దాఖలు చేసే చివరి తేదీ ఈ నెల 14 వరకు ఉన్నందున ఎక్కువ శాతం నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత మున్సిపల్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది విరివిగా ప్రచారం చేసి ఎక్కువ శాతం యువకులు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తాహశీల్దార్ స్వర్ణ, ఎంపీఓ ముత్యాలరావు, మణుగూరు తాహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ను రూ. 25.41 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి






**రైలు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం అందించడానికి శర వేగంగా కొనసాగుతున్న పనులు**

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 09 (అక్షరం న్యూస్)**

భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏబిఎస్ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడుతున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం**

భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబిఎస్ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు మరియు ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ మరియు భద్రాచలం రోడ్ - సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గు రవాణాను సులభతరం చేయడం మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం సుమారు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మరియు మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది. నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. డోర్నకల్-మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి.ముగిస్తాయి మరియు 2 రైళ్లు ఆగుతాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు

**స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి**

ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు, ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు %డ% 01 ఎస్కలేటర్ ఏర్పాటు ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు, ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం, వెయిటింగ్ హాల్ అభివృద్ధి, స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ

ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి

ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ది ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూరు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన రోజున టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు 10000/- వితరణ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)

కల్లూరు:శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి భక్తులు స్వాములచే నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆహ్వానించగా సానుకూలంగా స్పందించి అన్నదాన కార్యక్రమమునకు కాటేపల్లి కిరణ్ ద్వారా పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశ్రీ కె. రాధాకృష్ణన్ నాయర్ గురుస్వామివారి ఆశీస్సులతో.... అన్నదాన కార్యక్రమ ఆహ్వానము శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామివారి జన్మదినము సందర్భముగా కల్లూరు మెయిన్ రోడ్లో కొత్త బస్టాండ్ దగ్గర గల శ్రీ కనకగిరి శివాలయము నందు ది. 11-04-2025 శుక్రవారం ఉదయం గం౹౹ 6-30ని?లకు అభిషేక కార్యక్రమము నిర్వహించబడును. తదనంతరం ఉదయం గం౹౹ 11-30 ని?ల నుండి మహా అన్నదానం సాయంత్రం 5 గం౹౹లకు స్వామివారి గ్రామ సేవ (ఊరేగింపు) జరుగును. తామెల్లరు విచ్చేసి అన్నప్రసాదము స్వీకరించి, స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. అని శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామివారి భక్త బృందం తెలియజేశారు.

## హనుమాన్ మాలధారులకు అన్నప్రసాదం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్09:**

హనుమాన్ మాలధారణ స్వాములకు మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామిఅలయంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్-స్వప్న దంపతులు బుధవారం బిక్ష (అన్నప్రసాదం) ఏర్పాటు చేశారు. జై హనుమాన్...జై శ్రీరామ్ అంటూ హనుమాన్ మాలధారణ స్వాములు చేసిన నినాదాలతో ఆలయం మారుమోగింది. కఠోర నియమ నిష్ఠలతో 41 రోజుల పాటు దీక్షలు పూర్తి చేసుకున్న హనుమాన్ స్వాములు అంజనేయ స్వామికి అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షలు పూర్తి చేసుకున్న హనుమాన్ మాలధారణ స్వాములకు ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ ఇరుముడి కట్టడంతో స్వాములు కొండగట్టుకు బయలుదేరారు. ఈ సందర్భంగా కోళ్ల రవిగౌడ్ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా చాలా పవిత్రమైనదని. హనుమాన్ స్వాములకు బిళ్ల ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించే అవకాశం లబించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిక్ష అనంతరం హనుమాన్ స్వాములు అన్నదాత సుఖీభవ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, హనుమాన్ మాలధారులు కొన్నె సతీష్, కోళ్ల సాయికుమార్, కోళ్ల సూర్యతేజ, దుబ్బాక హరీష్, విజయ్, కోళ్ల సందీప్, రాజు, సృజన్, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 09:**

పెట్రోల్, డీజిల్ తో పాటు వంట గ్యాస్ ధరలను పెంచినందుకు నిరసనగా మండలకె%శీ%ద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై వెహికిల్ అండర్ పాస్ బ్రిడ్జి కింద సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం కే%శీ%ద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, గంగాపురం మహేందర్, కడారి అంజనేయులు, పొదల లవకుమార్, కుమ్మరికుంట్ల దాసు, రాములు, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అన్నారుగూడెంలో... నేడు అంకమ్మ జాతర ప్రారంభం...





**ఐదు రోజులపాటు అంబరాన్ని తాకేలా మహా జన జాతర...**

**అమ్మవార్ల ఊరేగింపు ప్రత్యేక వాలంటీర్ టీం నిఘా పర్యవేక్షణలో జరుగును ....**

**సుదూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు జాతరకు హాజరు...**

**దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి...**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ /ఏప్రిల్ 9 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ, మద్దిరావమ్మ, మహాలక్ష్మమ్మల మహా జాతర. నేటి నుండి ప్రారంభమని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడి చేశారు.ఈనెల 10 వ తారీకు నుండి 14 వ తారీకుఖు వరకు గురు,శుక్ర,శని,ఆది,సోమ వారాలలో జరగనుందని ఈ జాతర మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, కంచికచర్ల, భద్రాచలం, వాజేడు, కుక్కునూరు,కూనవరం ఇల్లందు, మహబూబాద్, వరంగల్,కొత్తగూడెం, సత్తుపల్లి, తిరువూరు, ఖమ్మం,కోదాడ,మధిర, ఎర్రుపాలెం,జూలూరుపాడు, చంద్రుగొండ, కారేపల్లి, కామేపల్లి, ఏన్కూర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ సందర్భ ంగా ఆయన తెలియజేశారు.ఐదు రోజులు పాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు కని,విని ఎరగని రీతిలో జరుగుతా యని.అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ఉంటాయని. జాతరలో ఎటువంటి అవాంతరనీయమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భ ంగా ఆయన తెలియజేశారు. అంతేకాకుండా 12,13, 14 ఈ మూడు రోజులు పాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్,హెల్త్ క్యాంపు తదితర ఏర్పాట్లు చేసామని ప్రతి ఒక్కరు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని భక్తులను ఆయన కోరారు. బుధవారం ముందస్తుగా జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం జాతర షెడ్యూల్ ను పత్రికా విలేకరులకు ఆయన తెలియజేశారు. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యశ్వర శర్మ మంత్రోచ్ఛారణతో ఆలయ ప్రాంగణం తోరణపాకులతో అలంకరణ చేయబడుతుందని అదేవిధంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.గ ురువారం సాయంత్రం 6.0 గంటల నుండి శుక్రవారం సాయంత్రం 8.0 గంటల వరకు దాదాపు 24 గంటలకు పైగా అమ్మవార్ల మహా ఊరేగింపు కార్యక్రమం నిర్విరామంగ భారీ భక్త జన సందోహంతో పెద్ద ఎత్తున జరుగుతుందని,తదుపరి షెడ్యూల్ యధావిధిగా ఉంటాయని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, జాతర కమిటీ వాలంటీర్స్,అంకమ్మ తల్లి భక్త బృందం, గ్రామ పెద్దలు,కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, పాల్గొన్నారు..

## తన సోదరుడి వివాహానికి రావాలని మంత్రి పొంగులేటి, టిజీ ఐడిసీ చైర్మన్ ముువ్వా ను ఆహ్వానించిన.. లక్కనబోయిన మారేష్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9( అక్షరంన్యూస్)**

హైదరాబాద్: మినిస్టర్ క్వార్టర్స్ నందుపెళ్లి పత్రిక ఇచ్చి వేంసూరు మండలం, చోడవరం గ్రామంలో 11-04-2025, శుక్రవారం జరగనున్న తన తమ్ముడు వివాహానికి రావాల్సింది గా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ని ఆహ్వానించిన లక్కనబోయిన మారేష్. ఇందుకుగాను మంత్రి, చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యం...

### ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 9 /తల్లాడ (అక్షరంన్యూస్)**

బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించారు. తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం జి ఎన్ ఆర్ గార్డెన్ నందు తల్లాడ లో నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆపతి వెంకట రామారావు , మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలి అని సూచన చేశారు, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె పదకాలను జనంలోకి తీసుకోని వెళ్లేలాని, రాబోయే స్థానిక ఎలక్షన్లో వార్డ్కి, సర్పంచ్ ల కీ, ఎంపీటీసీ లకి, జడ్పీటీసీ లకి పోటీలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు, మలేడి వెంకటయ్య, ఉద్దగిరి రామారావు,రాయల రమేష్, యద్దనపూడి శ్రీనివాసు, సంగీతం సాయి చందు, గుండేల గురునాథం, వీరేందర్, నాగేశ్వరరావు, ఎల్లంకి సుధాకర్, కామేపల్లి వీరయ్య,యేము అశోక్, పెరిక కిరణ్, చల్లా నరేష్, చల్లా రాము చల్లా నరసింహారావు గొల్లమందల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 09:**

కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనలో జరిగే అన్యాయాలను, అక్రమాలను, రైతు వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను, ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని నిలదీసిన బీఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరియైంది కాదని, అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసాను ఇస్తూ ప్రజా సమస్యలపై ప్రతి రోజు నియకవర్గంలో తిరుగుతూ రైతులను, ప్రజలను చైతన్యపరుస్తుంటే చేసింది గోరంత చెప్పేది కొండంత అన్నట్టు రూ.800 కోట్ల పేరుతో మరొ సారి నమ్ముకున్న ఘనపూర్ ప్రజలను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక ఘనపూర్ గడ్డ మీద పుట్టిన పులి బిడ్డలు ఒక పక్క మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మరో పక్క జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఎప్పటికప్పుడు ముళ్లు కర్రపట్టుకుని పొడిస్తే గానీ సోయి వచ్చి నీళ్ళు వదలడం ప్రతి సమస్యకి బిఆర్ఎస్ నాయకులు ఎత్తి చూ పేవరకు చేయలేని ఈ ప్రభుత్వం విధివిధానాలు నశించాలి అని పోరాడుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఇదే నిదర్శనం అన్నారు. సామాన్య కార్యకర్త దళిత రత్నా అవార్డు గ్రహీత అయిన తిప్పరపు విజయ్ ని అక్రమ అరెస్టు, జైలులో నిర్బంధించడం సబబు కాదని తాము వ్యతిరేఖిస్తున్నామని అన్నారు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన..

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 9/ వైరా (అక్షరంన్యూస్)**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొనిజర్ల మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామపంచాయతీలో కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభం కార్యక్రమానికి హాజరై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు, పెద్దగోపతి మాజీ సర్పంచ్ సామినేని నరసయ్య, నున్న సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ బాబురావు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా, పెద్దగోపతి గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ పెట్టటం చాలా సంతోషకరమని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎలా అయితే చదువుని చదివి దేశానికి ఇప్పుడు ఒక దేవుడిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దగోపతిలో క్రికెట్ టోర్నమెంట్ పెట్టటం ఎంతో యువత ఇంకా మంచి అనేక కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా యువత కూడా మంచి మార్గంలో నడవాలని మీ తల్లిదండ్రులకు చదువుకొని మంచి పేరు తేవాలని యువత చెడు మార్గంలో నడవద్దని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్క కులానికి చెందిన వాడు కాదని అన్ని కులాలకు చెందిన వాడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా యువతను మంచి మార్గంలో నడిపిస్తున్న ఊటుకూరు రంజిత్ ని పరికపల్లి శీను రంజిత్ ను అభినందించినాడు క్రికెట్ కూడా చాలా జాగ్రత్తగా ఆడాలని వచ్చిన టీమ్స్ అన్నిటిని వారు అభినందనించినారు పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఉన్న యువతను వారు తీవ్రతమైన ఎండలు వస్తున్నాయి కాబట్టి క్రికెట్ ఆడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి యువతకు సూచించారు.అదేవిధంగా ముఖ్యంగా యువత చెడు అలవాటులకు బానిస కాకూడదని,పరికిపల్లి శ్రీనివాసరావు తెలియజేశారు.

# టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి**
**గ్రామాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం**
**ఏప్రిల్ 11న 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలను మానిటరింగ్ చేయాలి -ఏప్రిల్ 20 లోపు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేయాలి స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ – 09 అక్షరం న్యూస్**
మన జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. త్రాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల,వంటి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఏప్రిల్ 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని ప్రతి వార్డులో 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలను గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్వాడీ కేంద్రం వచ్చేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడు ఎదుగుదల వివరాలను పక్కగా నమోదు చేయాలని అన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్, ఇతర పోషక ఆహారం ఆందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న వెయింగ్ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులను కూడా ఫిజికల్ దరఖాస్తులు సమర్పించాలని, దీని పై గ్రామాలలో టాం టాం ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. యువత ఏర్పాటు చేసే వ్యాపార యూనిట్ల ఆమోదయోగ్యంగా ఉండాలని, అందరు ఒకే రకమైన యూనిట్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పిల్లలతో ప్రతి రోజూ ఎంగేజ్ చేసేందుకు ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు వాలంటీర్లు గా పని చేసేందుకు ఆసక్తిగా ఉంటే సదరు వివరాలు ఏప్రిల్ 20 వరు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1940 ఇందిరమ్మ ఇండ్ల త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే మొదటి విడత లక్ష రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీలు సంఖ్య , సరాసరి కూలీ పెరిగేలా పంచాయతీ కార్యదర్శుల చూడాలని అన్నారు. 32 వేల నూతన రేషన్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం 340 పైగా లాగిన్ ఇచ్చామని, ఏప్రిల్ 20 లోపు పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ అధికారులు వీటి స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.సమ్మర్ సీజన్ లో త్రాగు నీరు సరఫరా ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.

ప్రతి వారం మండల స్థాయిలో కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించి త్రాగు నీటి సరఫరా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మీ గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఉన్న సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10 లోపు అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో జాయిన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంటి చూపు సమస్య, వినికిడి సమస్య ఎవరికైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, అవసరమైన పరికరాలు లేదా శస్త్ర చికిత్స నిర్వహణ చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో టీబీ నివారణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీవీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాలలో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మన గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ గా అరవింద్ కుమార్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కమాండెంట్ అరవింద్ కుమార్ 2007 బ్యాచ్ అధికారి, రిఫైనరీ, నోట్ ప్రెస్, ఢిల్లీ మెట్రో, ఎన్టీపీసీ అణుశక్తి శాఖ మరియు ముంబైలోని డి ఎ ఇ జోనల్ ప్రధాన కార్యాలయం వంటి అనేక ముఖ్యమైన యూనిట్లలో పనిచేశారు. నక్సలిజం ఉచ్ఛస్థితిలో ఉన్న సమయంలో, నక్సల్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న పశ్చిమ బెంగాల్‌లోని జంగల్‌మహల్ ప్రాంతంలో సుమారు రెండు సంవత్సరాలు ఆయన పనిచేశారు.బీహార్‌లో తన పోస్టింగ్ సమయంలో, ఆయన అనేక మంది నేరస్థులను పట్టుకున్నారు, కోట్ల విలువైన దొంగిలించబడిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు మరియు తన యూనిట్‌ను నేర రహితంగా మార్చగలిగారు. ఆయన ప్రయత్నాల ఫలితంగా, ఈ యూనిట్ సిఐఎస్ఎఫ్ యొక్క ఉత్తమ యూనిట్‌గా గుర్తింపు పొందింది.సీనియర్ కమాండెంట్ కుమార్ బయోటెక్నాలజీలో డిగ్రీని కలిగి ఉన్నారు. ఆయన తండ్రి భారత సైన్యంలో ఉన్నారు, ఇది ఆయనను దళాల పట్ల మక్కువ పెంచుకోవడానికి ఊతమిచ్చింది.

రహస్యంగా గ్రామపంచాయతీ కాంప్లెక్స్
గదులను వేలంపాట నిర్వహించిన..
ఈవో పై తగిన చర్య తీసుకుని, బహిరంగ వేలం పాట పెట్టాలని, డిపిఓ కు ఫిర్యాదు..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 /తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కాంప్లెక్స్ గదులు బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా, గుట్టుచప్పుడు కాకుండా ఈవో స్వార్థంతో సంగీతం గదులు అద్దెకు తీసుకున్న వారితో కుమ్మక్కై, రహస్య పాటలు నిర్వహించారని, వ్యాపారాలు చేసుకునేవారు పంచాయతీ కాంప్లెక్స్ పాటలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎదురుచూస్తున్న సమయంలో, గుర్తుచప్పుడు కాకుండా పాటలు నిర్వహించి పాతవారికి ప్రజలు కేటాయించడం ఏమిటని వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు, గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండికోడుతూ ఈవో తీసుకున్న నిర్ణయం గ్రామ పంచాయతీకి తీరని లోటున్న మిగిల్చింది, ఈ విషయమై బిజెపి మండల ఉపాధ్యక్షుడు సాయిచంద్, బుధవారం, డిపిఓ, డి ఎల్ పి ఓ లకు, వినతి పత్రం సమర్పించారు, వద్దులే విషయం పరిశీలించి చర్య తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సాయిచంద్ తెలిపారు.

అనుమానంతో భార్యను కత్తితో నరికి చంపిన భర్త
నల్గొండ/అడవిదేవులపల్లి/ ఏప్రిల్ 09/ అక్షరం టౌన్ న్యూస్
అడవిదేవులపల్లిభార్యని కత్తితో నరికి చంపిన భర్త ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పూజల బాల సైదులు 35



సంవత్సరాలు తండ్రిగురుమూర్తి అనే వ్యక్తి భార్య అగు పూజల నర్స కుమారి 30 సంవత్సరాలు అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో మంగళవారం రాత్రి అందాజ 12:30 గంటల సమయంలో నర్స కుమారి నిద్రిస్తుండగా కత్తితో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మరియు నిందితుడు అదుపులో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆపద బాంధవ్యులు అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్..
ట్రాఫిక్ సిఐ సాంబశివరావు
ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన సిఐ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)
ప్రాణాపాయస్థితిలో, అత్యవసర పరిస్థితులల్లో ఆదుకునే ఆపద బాంధవ్యులు అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ అని ట్రాఫిక్ సిఐ సాంబశివరావు అన్నారు. అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ వలన ఎందరో ప్రాణాపాయ స్థితినుంచి బయటపడి ఉంటారని కొనియాడారు.ఖమ్మం నగరంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ నూతన కార్యాలయాన్ని ట్రాఫిక్ సిఐ సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ డ్రైవర్స్, టెక్నీషియన్స్ పాత్ర మరువలేనిదని

## కుర్నవల్లి సొసైటీలో ధాన్యం

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన..**
**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 9 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల కుర్నవల్లి సొసైటీలో గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకి రైతులందరూ ధాన్యం ను అమ్ముకొని అధిక లాభం పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. సొసైటీలో రైతులకు కావాల్సిన బస్తాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, కలకూడిమా సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గుర్రం శ్రీను,వ్యవసాయ మండల అధికారి ఎండి తాజుద్దీన్, ఏఈఓ త్రివేణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, ఎస్టీ సెల్ నాయకులు అంజి, డైరెక్టర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి, పోతురాజు కోటయ్య, గోరెంట్ల హక్కులు, అన్నం కోటారెడ్డి, ఐలూరు శ్రీనివాస్ రెడ్డి, గంటల వెంకటాచారి, కట్టా దుర్గారావు, కుర్నవల్లి రైతు సోదరులు, సొసైటీ అధికారులు, ఐకేపీ సంఘాల మహిళలు, వ్యవసాయ శాఖ అధికారులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి మృతి...

**అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు...**
**నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సంగ్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)**
పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు... పలికారు.ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్‌రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా.. పోలీస్ అధికారు లు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.వీఐపీలు, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీఏ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు వృక్షాలను నరకవచ్చా...

**అధికారుల పక్షపాత వైఖరి..**
తాసిల్దార్ కార్యాలయానికి ఫైన్..
గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎందుకు లేదు..ఇకనైనా స్పందిస్తారా..





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 9 /తల్లాడ (అక్షరంన్యూస్)**
అటవీ శాఖ అధికారుల పక్షపాత ధోరణి, రెవిన్యూ కార్యాలయంలో బాదం చెట్టు నరికితే ఫైన్ వేశారు, పంచాయతీ కార్యాలయ ఆవరణలో చెట్లను నరికితే చర్యలు ఎందుకు తీసుకోరు, ఫైన్ ఎందుకు వేయరు, పర్యావరణ పరిరక్షకులు అటవీ శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు, పంచాయతీ పరిధిలో కోన కార్పస్ మొక్కలు అధికంగా ఉన్నాయి వాటిని తొలగించే బదులు, ఆక్సిజన్ అందించే చెట్లను నరకడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అటవీ శాఖ జిల్లా అధికారులు స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, మొక్కలు నాటండి అని చెప్పే పంచాయతీ అధికారులు మొక్కలను, చెట్లను నరకడం, కంచే చేను మేసిన చందంగా ఉంది.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు వివరించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),ఏప్రిల్ 09:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనుప్రజలకు వివరించి చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేది వరకు జరిగే గావ్ ఛలో.. అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్రీయాశీల సభ్యులు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్. మంద వెంకటేశం, కల్వగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, వాసుదేవ రెడ్డి, తిరుమల్ ప్రసాద్, శ్రీకాంత్, రాజు, అఖిల్, చందర్ నాయక్, యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి




... అదనపు కలెక్టర్ డి.వేణు

కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన

ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ం ఓపిఎంఎస్ లో నమోదు చేయాలి

సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు

హమాలి, వాహనాల ఏర్పాటు

ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ అందించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -09 అక్షరం న్యూస్**

యాసంగి మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సుమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల ను ఎర్ర రంగు దారంతో, దొడ్డు రకం దాన్యం బస్తాలను పచ్చ రంగు దారంతో కొట్టాలని, సన్న రకం దాన్యం సంచలపై ఎరుపు రంగుతో ముద్రలు వేయాలని కలెక్టర్ తెలిపారు.సన్న రకం దాన్యం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు హమావెల్లి బ్యాచ్ లను, వెయింగ్ కాంటాలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం రవాణా చేసేటప్పుడు కూడా సన్న రకం దొడ్డు రకం వేర్వేరు లారీలో పంపాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలులో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సెంటర్ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనకి చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని బిసి బాలుర వసతి గృహం మరియు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఓదెల మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం, బీసీ బాలుర వసతి గృహం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బీసీ బాలుర వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ధరణి దరఖాస్తుల పెండింగ్ ఉంచకుండా చూడాలని అన్నారు.అదేవిదంగబిసి బాలుర వసతి గృహంలో 9 లక్షల రూపాయలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. వసతి గృహంలో డోర్స్, కిటికిలు, టాయిలెట్స్, విద్యుత్ మరమ్మత్తు పనులు, పేయింటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. వసతి గృహంలో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, ఏఈ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అండగా అల్లం వినోద్ రెడ్డి

## విజ్జన్న యువసేన సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే విజయ రమణారావు.

లాండ్రి దుకాణం ఏర్పాటు చేయించిన వినోద్ రెడ్డి.

వినోద్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 9 అక్షరం న్యూస్**

నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవడం ప్రశంసనీయమని పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం భూంనగర్ లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో లాండ్రీ దుకాణం కాలి ఉపాధి కోల్పోయిన కుటుంబానికి విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి బాసటగా నిలిచారు. రూ. 10 వేలతో తిరిగి అదే ప్రాంతంలో కొత్తగా లాండ్రీ దుకాణం ఏర్పాటు చేయించారు. దుకాణాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవలో వినోద్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. వినోద్ రెడ్డి అండగా నిలిచి ఒక కుటుంబానికి ఉపాధి కల్పించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ తమవంతుకు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు అల్లం వినోద్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, అమ్రేష్, సుభాష్ రావు, డివిఎస్ మూర్తి, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను

## వెంటనేఉపసంహరించుకోవాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 09 :**

కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్యుడిపై భారం మోపి ఆర్థికంగా వారిని నష్టం చేకూర్చే విదంగా వ్యవహరించడం సరికాదని,కేంద్రం వెంటనే పెంచిన గ్యాస్ ధరను వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి డిమాండ్ చేసారు. బుధవారం మండలంలోని ఖిలా షాపురం గ్రామంలో సిపిఐ జరిగిన మహాసభకు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాబట్టి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కేంద్రం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరచి,అధికారం వచ్చాక సామాన్య ప్రజలపై భారం మోపుతూ వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం పట్ల అయన మండి పడ్డారు.కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించకపోతే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని అయన అన్నారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ మరో పోరాటం చేయక తప్పదని అయన హెచ్చరించారు. అనంతరం ఖిలాషాపురం గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శిగా కాగితాల రాములు, సహాయ కార్యదర్శిగా సిలిగల మల్లేష్, ను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంబాల వెంకన్న, ఉడుత మల్లేష్, శాగ మల్లయ్య, గట్టయ్య, శాగ అంజయ్య, కావటి కుమార్, బుచ్చయ్య యాదగిరి కొమురయ్య,శీను,రాజు, రవి,నరేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఓసి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -09 అక్షరం న్యూస్!**

వేసవి కాలంలో ప్రయాణికులకు , కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి డి-83, డి- 86 కాల్వల ద్వారా

## ఎస్సారెస్పీ నీరు విడుదల..

ఇదే చివరి తడికి నీటి సరఫరా.

వృదా చేయకుండా అవసరం మేరకు పంటలకు సాగునీరు వాడుకోవాలి...

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 9 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు, పెద్దపల్లి నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా డి-83, డి-86 ప్రధాన కాల్వల రేపటి నుండి అనగా ఈనెల 10 నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన మేరకు సాగునీటి సరఫరా గడువు ముగిసినా అక్కడక్కడా వరి, మొక్కజొన్న పంటలకు కొంతమేర సాగునీరు అవసరమని గుర్తించి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంను చివరితడి నీటి సరఫరాకు ఒప్పించామని తెలిపారు. నాలుగు రోజుల పాటు రెండూ ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేస్తామని, రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు అడుగంటిన దృష్ట్యా కేవలం తాగునీటి అవసరాలకే నీటిని వినియోగిస్తారని అన్నారు. అయినా మంత్రుల సహకారంతో రైతులకోసం ఆఖరు తడి కోసం నీటి విడుదల చేయడానికి సీఎంను ఒప్పించాలని తెలిపారు. నీటి సరఫరాకు అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 09(అక్షరం న్యూస్)**

పొత్కపల్లి సింగల్ విండో సొసైటీ ద్వారా గోపరపల్లి గ్రామ రైతు యాసం రాజయ్య పంట రుణం తీసుకోగా ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించినందున పంట రుణం తీసుకున్న కారణంగా వక్తిగత ప్రమాద బీమా ద్వారా 1లక్ష రూపాయల చెక్కును మృతుడి భార్య యాసం మనమ్మ కి స్థానిక నాయకులతో కలిసి అందించిన ఎమ్మెల్యే .చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,గోపు నారాయణ రెడ్డి,రెడ్డి రజినీకాంత్, ఆకుల మహేందర్. కోపరేట్ బ్యాంకు సీఈవో ,గోలి అంజి రెడ్డి,అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది

## బిజెపి ప్రభుత్వమే కడారి అశోక్ రావు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా అశోకరావు మాట్లాడుతూ బిజెపి క్రియాశీల సభ్యులు చురుకుగా పని చేయాలనిగావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని దీనికి ఉదాహరణ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం అని బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్ట పడి బీజేపీ ని గెలిపించారు అనీ ఇదే జోష్ తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గల్లీ గల్లీ లో బీజేపీ జెండా ఎగరేయాలి అనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలా పేరుతో తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని కాంగ్రెస్ పైన ప్రజలకు నమ్మకం పోయిందని ఇప్పుడు తెలంగాణ ప్రజల చూపు బీజేపీ వైపు ఉందని రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం పక్క అనీ ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లెక్క పనిచేసి ప్రభుత్వం ఏర్పాటు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఓదెల మండలం ఇంచార్జ్ దాత రాకేష్ పటేల్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వి రాజ్ ఎర్రవెల్లి అనిల్ రావు ఎండి తాజ్ ఉద్దీన్ మరియు పుల్ల సదయ్యా రాంనేని రాజేంద్రప్రసాద్ రాంనేని శివ రాచర్ల అశోక్ కొక్కుల శ్రీకాంత్ ఎంబడి కుమార్ నాగపూరి రాంచెంద్రం గొడుగు బిక్షపతి అగ్గి శ్రీనివాస్ బి.సత్యనారాయణ సిరిసేటి వీరేశం నరిగే లక్ష్మణ్ నిర్ల సంతోష్ క్యాతం సాయి బి శంకరయ్య తుడి రాజేందర్ సత్యనారాయణ శ్రీపతి రమేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా

## ఎన్ ఎస్ యు ఐ పనిచేస్తుంది

నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 09(అక్షరం న్యూస్ )**

విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఎన్ ఎస్ యు ఐ పనిచేస్తుందని హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 54 వ సంవత్సరం పూర్తి చేసుకుని 55వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు అందరితో కలిసి కేక్ కట్, చేసి స్వీట్ల పంపిణి చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు,విద్యార్థులకు మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్.ఎస్.యు.ఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఈ చారిత్రాత్మక రోజున, విద్య,సమానత్వం మరియు ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా స్థాపనను మేము జరుపుకుంటున్న అందుకు మాకు ఎంతో ఆనందం గా ఉంది అని అన్నారు.అలాగే అందరికీ నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది అని తెలిపారు.పొన్నం ప్రభాకర్ సారధ్యంలో స్థానికంగా మేము మా కార్యవర్గ సభ్యులు పనిచేయడం సంతోషంగా ఉందని వారి అడుగుజాడల్లో ముందుకు వెళుతూ ప్రజాసేవ కొనసాగుతామని అని అన్నారు. ఈ సందర్భంగా ప్రాంతంలో విద్యారంగ వ్యవస్థపై పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి పెట్టారని భవిష్యత్తులో వారి నాయకత్వంలో ఈ ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు యూనివర్సిటీలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గలోనికోహెడ,చిగురుమామిడి,అక్కన్నపేట్, హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 09(అక్షరం న్యూస్ )**




హుస్నాబాద్ పురపాలక సంఘం పరిధిలో గల మరియు ప్రధాన చౌరస్తాల యందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్నందున పాదాచారులకు,వాహనదారులకు దప్పిక తీర్చేందుకు తమ వంతు బాధ్యతగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.




తగ్గిన బంగారం, వెండి ధరలు..

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము రూ. 8,224 కాగా 10 గ్రాముల ధర రూ. 82,249గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ఒక గ్రాము రూ. 8,972 కాగా 10 గ్రాముల ధర రూ. 89,720గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

బంగారం ధర గడచిన నాలుగు రోజులుగా తగ్గుతూ వస్తోంది. మూడు రోజుల్లో ఏకంగా రూ. 3 వేలకుపైగా తగ్గింది మరింతగా పడిపోతుందన్న వార్తలు నిజమేనా.. గోల్డ్ ధర తులం రూ. 56 వేలకు . 56,000) వచ్చేస్తుంది.. మరో 40 శాతం ధరలు తగ్గుతాయా.. ఈ మధ్య కాలంలో బంగారం ధరలు రికార్డులు బ్రేక్ చేసుకుంటూ పోయింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. ట్రంప్ వాణిజ్య యుద్ధం పేరిట టారిఫ్‌ను పెంచినప్పటి నుంచి కూడా వరుసగా బంగారం ధరలు పతనమవుతున్నాయి.

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము రూ. 8,224 కాగా 10 గ్రాముల ధర రూ. 82,249గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ఒక గ్రాము రూ. 8,972 కాగా 10 గ్రాముల ధర రూ. 89,720గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ. 82,240, రూ.89,720
చెన్నై- రూ. 82,240, రూ.89,720
బెంగళూరు- రూ. 82,240, రూ.89,720
పుణె- రూ. 82,240, రూ.89,720
అహ్మదాబాద్- రూ. 82,290, రూ.89,770
భోపాల్- రూ. 82,290, రూ.89,770
కోయంబత్తూర్- రూ. 82,240, రూ.89,720
పట్నా- రూ. 82,290, రూ.89,770
సూరత్- రూ. 82,290, రూ.89,770
పుదుచ్చేరి- రూ. 82,240, రూ.89,720

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..వెండి ప్రాచీన కాలం నుండి విలువైన లోహంగా ప్రసిద్ధిచెంది. ఇది ఆభరణాలు, నాణేలు, వంటపాత్రలుగా ఉపయోగంలో ఉన్నాయి. ఈ మధ్య వివాహ వేడుకల్లో కూడా బంగారం తర్వాత వెండికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాంటి వెండి కొనేముందు మార్కెట్ ధరలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవడం ముఖ్యం. ఇప్పుడు బంగారంతోపాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. దేశంలోని వివిధ నగరాల్లో వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. హైదరాబాద్‌లో కేజీ వెండి రూ. 1,02,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండికి రూ. 93,900గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి రూ.93,900 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,02,900గా ఉంది, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,02,900 వద్ద కొనసాగుతోంది.




## ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..?

### ఆర్‌బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే..?



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. వినియోగదారుల ధరల సూచికఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2025 జనవరి-ఫిబ్రవరి కాలంలో 1.6 శాతం పాయింట్లు తగ్గి.. 2024 డిసెంబర్‌లో 5.2 శాతం నుంచి 2025 ఫిబ్రవరిలో 3.6 శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయి 3.8 శాతానికి తగ్గింది.2025-25 ఆర్థిక సంవత్సరం మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆహార ద్రవ్యోల్బణం రేటు నిర్ణయాత్మకంగా సానుకూలంగానే ఉందని తెలిపారు. మెరుగైన వాతావరణం కారణంగా కూరగాయల ధరలు గణనీయంగా మెరుగుపడ్డాయని.. ద్రవ్యోల్బణం విషయంలో, ఆహార ద్రవ్యోల్బణంలో ఊహించిన దానికంటే వేగంగా తగ్గుదల ఉపశమనం ఇచ్చినప్పటికీ.. ప్రపంచ అనిశ్చిత నేపథ్యంలో జాగ్రత్తగా ఉన్నట్లు పేర్కొన్నారు. రబీ పంటలకు సంబంధించిన అనిశ్చిత గణనీయంగా తగ్గిందని, రెండవ ముందస్తు అంచనాలు గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంటుందని, ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి సైతం గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కారణంగా ఆహార ద్రవ్యోల్బణం శాశ్వతంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు.ద్రవ్యోల్బణాన్ని తగ్గడంలో ముడి చమురు ధరల తగ్గుముఖం పట్టడం సైతం కీలకమైందని ద్రవ్య విధాన కమిటీ (%వీూజ%) తన 2025-26 తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ మార్కెట్లో అనిశ్చితులు కొనసాగుతాయని, ప్రతికూల వాతావరణ సంబంధిత సరఫరా అంతరాయాలు తిరిగి తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. దాంతో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంటుందని.. సాధారణ రుతుపవనాలు సమయంలో సాధారణ వర్షాపాతం ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణం మొదటి త్రైమాసికంలో 3.6 శాతం, రెండవ త్రైమాసికంలో 3.9 శాతం, మూడవ త్రైమాసికంలో 3.8 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుంది. ప్రభుత్వం వచ్చే వారం రిటైల్ ద్రవ్యోల్బణ డేటాను విడుదల చేయనున్నది.

## ట్రంప్ టారిఫ్ వార్..!


### భారీ నష్టాల్లో మొదలైన భారత స్టాక్ మార్కెట్లు..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 104శాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలపై చైనా వెనక్కి తగ్గకపోవడంతో తాజాగా కొత్త సుంకాలను ప్రకటించారు. ఈ క్రమంలో వాణిజ్య యుద్ధం భయాల నేపథ్యంలో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో మొదలయ్యాయి. మొన్నటి రికార్డు స్థాయి నష్టాల నుంచి మంగళవారం కోలుకున్న మార్కెట్లకు చైనాపై విధించిన సుంకాలతో మార్కెట్ మరోసారి ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి.






## వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే..



వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుంటారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.బరువు తగ్గుతారు..100 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.వేసవి తాపం నుంచి ఉపశమనం..వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది.

### వేసవి సీజన్‌లో పుచ్చకాయలను

## విడిచిపెట్టకుండా తినాల్సిందే..



వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుంటారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..100 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

## ఈ పండ్లతో చెక్!



నెలసరి సమయంలో మహిళల ఇబ్బందుల గురించి చెప్పాల్సిన పనిలేదు. నొప్పి, తిమ్మిరి వేధిస్తుంటాయి. కొందరిలో ఫుడ్ క్రేవింగ్స్ కూడా కనిపిస్తుంటాయి. కానీ, 'అది తినొద్దు.. ఇది తినొద్దు!' అనే అపోహలు కూడా ఉంటాయి. అయితే, ఇలాంటి సమయంలో కొన్ని రకాల పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇవి నొప్పి, తిమ్మరిని తగ్గించడంతోపాటు ఫుడ్ క్రేవింగ్స్‌నూ కంట్రోల్ చేస్తాయని చెబుతున్నారు.

యాపిల్ : ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గిస్తాయి. ఫైబర్ పుష్కలంగా లభించడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

బొప్పాయి : ఇందులో విటమిన్ ఎ, పపైన్ అనే ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి పీరియడ్స్ సమయంలో వచ్చే హార్మోనల్ సమస్యలను దూరం చేస్తాయి. అయితే, రోజుకు 150 గ్రాముల కన్నా తక్కువగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అరటిపండ్లు : కొందరిలో పీరియడ్స్ సమయంలో తిమ్మిర్లు వేధిస్తుంటాయి. వాటిని తగ్గించడంలో అరటిపండ్లలోని 'బోరాన్' సమర్థంగా పనిచేస్తుంది. అంతేకాదు.. అరటిలోని పొటాషియం, విటమిన్ బి6 కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. మూడ్ స్వింగ్స్‌ను కంట్రోల్ చేస్తాయి.

పుచ్చకాయ: పీరియడ్ క్రాంప్స్‌ను కంట్రోల్ చేయడంలో పుచ్చకాయ ముందుంటుంది. దీనిలోని మెగ్నీషియం.. కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.

పైనాపిల్: ఇందులో లభించే ఎంజైమ్స్.. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల కండరాలకు తగినంత విశ్రాంతి లభిస్తుంది. నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది.

నారింజ: నారింజ పండ్లలో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి గర్భాశయ కండరాలకు విశ్రాంతిని అందిస్తాయి.

# పోటెత్తిన 'యర్రా' దండు..





- శ్రీకాంత్ అంతిమయాత్రకు వేలాదిగా జనం..
- హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం..
- పోలిట్‌బ్యూరో సభ్యుడు అరుణ్‌కుమార్ నివాళి..
- పాడె మోసిన అరుణ్, పోతినేని, నున్నా
- సంతాప సభలో శ్రీకాంత్ ఔన్నత్యాన్ని స్మరించుకున్న నేతలు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9( అక్షరంన్యూస్)

**ఖమ్మం నగరం ఎరుపుమయమైంది. సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఆకస్మికంగా మృతి చెందిన యర్రా శ్రీకాంత్‌కు బుధవారం అంతిమ వీడ్కోలు పలికారు. వేలాదిగా జనం తరలివచ్చారు. పార్టీ శ్రేణులు సైతం భారీగా కదలివచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరయ్యారు. శ్రీకాంత్ భౌతికకాయంపై సీపీఐ (ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో శ్రీకాంత్ పాడెను అరుణ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు మోశారు. శ్రీనివాసనగర్‌లోని శ్రీకాంత్ నివాసగృహం నుంచి మొదల్కెన అంతిమయాత్ర త్రీటౌన్ వ్యాప్తంగా తిరిగి కాల్వఒడ్డులోని వైకుంఠ ధామంలో కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు.**



దీనికి ముందు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన శ్రీకాంత్ స్వగృహం అక్షయ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నేతలు మాట్లాడారు. శ్రీకాంత్ ఔన్నత్యాన్ని చాటుతూ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఆర్.అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలకు ప్రతినిధిగా హాజరైన శ్రీకాంత్‌తో 4 వ తేదీ ఉదయం తాను మాట్లాడానని, ఎంతో కలుపుగోలుగా వ్యవహరించేవారని గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థి ఉద్యమాభివృద్ధికి సైతం తోడ్పడ్డారని తెలిపారు. తాను ఎస్.ఎఫ్.ఐ.ఆలిండియా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీపీఐ (ఎం) ఖమ్మం పట్టణ కార్యదర్శిగా ఉన్నప్పటి నుంచీ శ్రీకాంత్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన కుటుంబం పార్టీ కోసం నిలబడిరదని.. ఇప్పుడు పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలబడాల్సిన అవసరముందని సూచించారు. పార్టీ కేంద్ర కమిటీ తరఫున నివాళి అర్పిస్తున్నట్లు ప్రకటించారు. జి. సీపీఐ (ఎం) అంటేనే 'యర్రా' కుటుంబం: తమ్మినేని వీరభద్రంసీపీఐ (ఎం) అంటేనే 'యర్రా' కుటుంబం..

యర్రా' కుటుంబం అంటేనే అంటేనే సీపీఐ (ఎం) అనే రీతిలో ఆ కుటుంబం పార్టీతో పెనవేసుకుందని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. దేశాన్ని మతోన్మాద ప్రభావం నుంచి రక్షించాలని.. ఆలిండియా మహాసభ దిశా నిర్దేశం చేసిందన్నారు. వామపక్షాలను బలోపేతం చేయటం ద్వారానే అది నెరవేరుతుందని భావిస్తున్న దశలో శ్రీకాంత్ లాంటి పోరాటయోధుడు మన నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. మతోన్మాదంపై మహాసభ తీర్మానంపై చర్చల్లోనూ శ్రీకాంత్ పాల్గొన్నారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమంపై తాత్కాలికంగా ఆకర్షణ తగ్గుతున్న ప్రస్తుత తరుణంలో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇలాంటి సమయంలో మహాసభల డెలిగేట్‌గా హాజరై చనిపోయిన శ్రీకాంత్ స్ఫూర్తితో కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరముందన్నారు. శ్రీకాంత్ తో పాటు ఆయన భార్య యర్రా సుకన్య, పిల్లలు కుటుంబం అంతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు.

### శ్రామికవర్గాల రాజ్యస్థాపన శ్రీకాంత్ లక్ష్యం: జాన్ వెస్లీ

శ్రామికవర్గాల రాజ్యస్థాపనకు పనిచేసిన నేత యర్రా శ్రీకాంత్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. అన్ని వర్గాల కోసం పనిచేసిన నాయకుడు అటువంటి మరణం తీరని లోటని చెప్పారు. తమతో పాటు మహాసభలకు వచ్చి ప్రతినిధుల సమావేశంలో పార్టీ పెంపు కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలో సూచించి చేతిలో చెయ్యేసి మాట్లాడిన శ్రీకాంత్ గంటల వ్యవధిలోనే చనిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. శ్రీకాంత్ మరణం పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ తరఫున సంతాపం ప్రకటించారు.

### పెద్దన్నలాగా భావించాం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

యర్రా శ్రీకాంత్ అన్నను పెద్దన్నలాగా భావించామని, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సైతం 4 రోజులుగా ఆయన కుటుంబాన్ని అంటిపెట్టుకొని మనోధైర్యం కల్పిస్తున్నదని చెప్పారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఉద్యమ సైనికునిలా పనిచేశారు : ఎం.సాయిబాబు

శ్రీకాంత్‌తో తనకున్న జ్ఞాపకాలు మర్చిపోలేనివని సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు ఎం.సాయిబాబు అన్నారు. ఎవరు ఏది అడిగినా కాదనలేని మనస్తత్వం శ్రీకాంత్‌దన్నారు. ఉద్యమ సైనికునిలా ఆయన పనిచేశారని చెప్పారు. కుటుంబం అంతా పార్టీకి అనుబంధంగా ఆప్యాయంగా ఉండేవారని చెప్పారు. ప్రతీ కార్మిక ప్రాంతాన్ని తనకు పరిచయం చేసింది శ్రీకాంతేనని, ఆయనతో ఉన్న జ్ఞాపకాలు చెరిగిపోలేనివని అన్నారు. సీఐటీయూ జాతీయ కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పించారు.

### సొంత అన్నను కలిసినట్లే ఉండేది : బి.వెంకట్

శ్రీకాంత్‌ను కలిస్తే సొంత అన్నను కలిసినట్లే ఉండేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్పష్టం చేశారు. శ్రీకాంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎస్.ఎఫ్.ఐ. నుంచి తనకు ఆయనతో మంచి సంబంధాలుండేవని చెప్పారు. సిద్ధారెడ్డి కాలేజీని ఎస్.ఎఫ్.ఐ. కేంద్రంగా మలచడంలో శ్రీకాంత్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

### శ్రీకాంత్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్ళడమే కర్తవ్యం: వై.వెంకటేశ్వరరావు

ఉద్యమ విశిష్టత ఉన్న ఖమ్మం నగరంలో యర్రా కుటుంబం వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్ళడమే మన కర్తవ్యమని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తండ్రి వారసత్వాన్ని నిలబెడుతూ జీవితకాలం కమ్యూనిస్టుగా నిలబడటం, తన కుటుంబం మొత్తాన్ని పార్టీలోకి తీసుకువచ్చిన శ్రీకాంత్‌కు విప్లవ జోహార్లు తెలిపారు. కమ్యూనిస్టు కుటుంబంలో మహిళల పాత్ర చాలా కీలకమని శ్రీకాంత్ కుటుంబం మొత్తం పార్టీలో కొనసాగేలా శ్రీకాంత్‌కు తోడ్పడిన ఆయన సతీమణి యర్రా సుకన్య విప్లవాభినందనలు తెలిపారు.





### కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు శ్రీకాంత్ : మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

వామపక్ష భావాలున్న కమిట్‌మెంట్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాళి అర్పించారు. మాంట్‌ఫోర్ట్ హైస్కూల్‌లో విద్యార్థి దశలో తాను ఉన్నప్పటి నుంచీ శ్రీకాంత్‌తో తనకు పరిచయముందని అన్నారు. త్రీటౌన్ పరిరక్షణ సమితి ఏర్పాటుచేసి, ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. కార్మికుల కోసం పనిచేసిన కార్మిక నాయకుడు శ్రీకాంత్ అని స్పష్టం చేశారు. పార్టీలు వేరైనా సోదర భావంతో పలకరించుకోవటం, ఆప్యాయంగా మాట్లాడటం చేసేవారమని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంత్ మరణం వామపక్ష, ప్రగతిశీల భావాలున్న ప్రతి ఒక్కరికీ తీరని లోటని అన్నారు.

### ఎర్ర జెండా ముద్దుబిడ్డ శ్రీకాంత్ : జూలకంటి రంగారెడ్డి

ఎర్ర జెండా ముద్దు బిడ్డ శ్రీకాంత్.. మహాసభలకు ప్రతినిధిగా వచ్చి మా మధ్యలో ఉండి ఇప్పుడు లేకపోవడం బాధాకరమన్నారు. అపోలో హాస్పిటల్‌లో చేర్పించి వైద్యపరంగా ఎంత ప్రయత్నం చేసినా ఆరోగ్యం సహకరించకపోవడంతో శ్రీకాంత్ మన నుండి వీడిపోయారని అన్నారు. అనేక అంశాలు తనతో చర్చించేవాడని గుర్తు చేసుకున్నారు. శ్రీకాంత్ త్యాగాలు మరువలేనివని ఆయన మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో పయనించాలని సూచించారు.

### ప్రజా పోరాటయోధుడు : పోతినేని సుదర్శన్‌రావు

ప్రజా పోరాటయోధుడు, విప్లవ నాయకుడు శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) పార్టీకే కాదు, ప్రజా ఉద్యమాలకూ తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. 31వ తేదీన తమతోపాటు ఆలిండియా మహాసభలకు మధురై బయలుదేరిన శ్రీకాంత్.. 2, 3, 4 తేదీలలో ఆరోగ్యంగా ఉండి మహాసభల్లో చర్చల్లో పాల్గొన్నారనీ, వచ్చే జాతీయ మహాసభలు ఖమ్మంలో నిర్వహించేలా చూడండి అని తమతో అన్నట్లు చెప్పారు. ఎంతో ఉల్లాసంగా ఉన్న ఆయన ఆకస్మికంగా అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. 4వ తేదీ రాత్రి వాంతులు అవ్వడంతో అపోలో ఆసుపత్రిలో చేర్పించామన్నారు. ఈసీజీ తీసి ఖమ్మంలోని కార్డియాలజిస్ట్ డాక్టర్ పొన్నం సుబ్బారావు గారికి వాట్సాప్ చేశామన్నారు. గంట తర్వాత ఈసీజీ బాగుందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. స్టంట్ లోపలే బ్లడ్ క్లాట్ అయిందని డాక్టర్లు తెలిపారని అన్నారు. ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భార్య సుకన్యకు ఫోన్ చేసి చెప్పామన్నారు. 24 గంటలు డాక్టర్ల అబ్జర్వేషన్‌లోనే ఉంచామన్నారు. ఆ సమయంలోనే తమ్మినేని, జాన్ వెస్లీ, వీరయ్య ఆసుపత్రికి వచ్చి శ్రీకాంత్‌తో మాట్లాడారని గుర్తు చేసుకున్నారు. క్యాథ్ ల్యాబ్‌లోకి వెళ్ళేటప్పుడు కుమారుడు జ్ఞానేష్, భార్య సుకన్యతోనూ శ్రీకాంత్ మాట్లాడినట్లు చెప్పారు. తనకేం కాదని.. ధైర్యంగా ఉండమని చెప్పిన శ్రీకాంత్ మనందర్నీ వీడిపోవడం బాధాకరమని ఆవేదన వెలిబుచ్చారు.

### క్రమశిక్షణ కలిగిన నాయకుడు : బాగం హేమంతరావు

సైద్ధాంతిక అవగాహన, క్రమశిక్షణ కలిగిన నాయకుడు శ్రీకాంత్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. రాజకీయ విలువలు దిగజారుతున్న స్థితిలో కమ్యూనిస్టుగా శ్రీకాంత్ జీవితాంతం కొనసాగారని తెలిపారు. అసంఘటితరంగ కార్మికులకు ఆరాధ్యుడిగా ఉన్నారని, కార్మికవర్గంతో మమేకమై ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. సీపీఐ తరఫున విప్లవ జోహార్లు అర్పించారు.

ఈ సంతాప సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, ప్రభాకర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.జె.రమేష్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకురాలు ర%ఝ%్నీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, మాదాపూర్ డీఎస్పీ, శ్రీకాంత్ చిన్ననాటి మిత్రుడు పద్మనాభుల శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ హన్మంతరావు, తల్లాడ రమేష్, ఆత్మ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ సీనియర్ నాయకులు పి.సోమయ్య, బుగ్గవీటి సరళ, ఎం.సుబ్బారావు, శ్రీకాంత్ మిత్రులు కె.హిమబిందు, గోళ్ళపాడు మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, పారా నాగేశ్వరరావు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి..

- రాజ్యాంగ స్ఫూర్తితో వాడవాడలా అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించాలి ..
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ /ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్ )

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ఎప్రిల్ 11 నుంచి 14 వరకు వాడవాడలా అంబేద్కర్ జయంతి నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు 2 రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్రంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం" నినాదంతో గ్రామ గ్రామాన, వాడవాడలా సదస్సులు నిర్వహించాలని అన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యాన్ని , లౌకికతత్వాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎత్తివేసి మనువాదాన్ని, సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే బిజెపి నీచమైన ఆలోచనలను వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, దామా వెంకటేశ్వరరావు, కంసాని మల్లికాంబ, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య వారసుల కుటుంబీకులతో భోజనాలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)

వైరా: ఏకలవ్య వారసుల కుటుంబీకులతో కలిసి సన్న బియ్యంతో భోజనం చేసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి డానియల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు.చింత నిప్పు మాధవరావు బుధవారం నాడు నారపునేని పల్లి లో

ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్న బియ్యంతో లబ్ధిదారులైన బాలకృష్ణ.

ఇంట వారి కుటుంబ సభ్యులతో కిసాన్ కాంగ్రెస్ నాయకులు భోజనాలు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు కడుపు నింపటానికి ఈ చారిత్రాత్మక పథకం ఉపయోగపడుతుందని ఇకనుంచి బియ్యం మాఫియా ఉండదని గతంలో దళారులు రైస్ మిల్లర్లు అవినీతి అధికారులు కలిసి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తుందని దీనివల్ల నిజంగా కష్టపడే రైతులకు మేలు జరుగుతుందని బోనస్ తో సన్న సాగు 60% పెరుగుతుందని గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మా ప్రభుత్వం 20 లక్షల మంది పేర్లు రేషన్ కార్డులో చేర్చారని మా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గాంధీ అంబేద్కర్ల ను మరియు రాజ్యాంగాన్నీ తీవ్రంగా అవమానిస్తున్నారని దేశంలో అన్ని వ్యవస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్ప చెపుతున్నారని సీతారామ ప్రాజెక్ట్ వల్ల ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు పెట్టడం వల్ల ఆయిల్ ఫామ్ గెలల ధర డబుల్ అయిందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత నిప్పు మాధవరావు లబ్ధిదారులైన బాలకృష్ణ -రాధా. గార్లపాటి సాంబశివరావు. రాచబంటి. పెద్ద కట్టప్ప. కిట్టప్ప. ముసలమడుగు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడుసత్తెనపల్లి నరసింహారావు. నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గొల్లపూడిలో 'మా ఇంటి మన దీపం..





**మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఎంపీడీవో సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీ జాన్ బి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 9 వైరా అక్షరంన్యూస్

వైరా:- మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలో బుధవారం అధికారులు మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని వరికూటి మమత, వేణుగోపాల్ దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఎంపీడీవో సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీ జాన్ బి ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు,కుటుంబ సభ్యులు వెంటనే అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం... ఆడపిల్లను పెరగనిద్దాం...అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం మమతా వేణుగోపాల్ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. పూలు పండ్లు ఇచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

మహిళా శిశు సంక్షేమం కోసంప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతోపాటు భోజనాన్ని ఆరగించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బీజాన్ బి,శ్రీ లక్ష్మి,సరిత, హెల్త్ సూపర్వైజర్ కనకతార, కార్యదర్శి కోట సునీత, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి పద్మ మనోజ గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# ఆరు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న దొడ్డపనేని సీతమ్మ జీవితం మార్గదర్శకం ....

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వీరభద్రం
- ఘనం గా కామ్రేడ్ సీతమ్మ సంస్మరణ సభ
- నివాళులు అర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 9 వైరా (అక్షరంన్యూస్ )

అమరజీవి దొడ్డపనేని రామయ్య సతీమణి సీతమ్మ సంస్మరణ సభ వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సింగరాయపాలెం లో జరిగింది. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సినీయర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య మాట్లాడుతూ నిర్బంధాలు, కష్టకాలంలో సీతమ్మ ఎర్రజెండా కు అండగా నిలిచిన చరిత్ర ఉంది అన్నారు, రామయ్య గారు సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కి కృషి చేశారు అని అదే బాట లో కోడలు జ్యోతి సర్పంచ్ గా నిజాయితీగా అభివృద్ధి చేసి కమ్యూనిస్టు సర్పంచ్ గా ఉండి నాటి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది అన్నారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక సామాజిక పరిస్థితులు వేగం గా మార్పు చెందుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న స్వీయ రక్షణ,ప్రతికార సుంకాలు ఆర్థిక సంక్షోభాలు కు దారి తీస్తుంది అని అమెరికా లో భారత విద్యార్థులపై వేధింపులు ఎక్కువయ్యాయి అని, భవిష్యత్తులో మన వ్యవసాయం నాశనం అవుతుంది అని రైతుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభలో సిపిఎం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, చింత నిప్పు చలపతిరావు మాజీ ఎంపిపి లు బొంతు సమత , వడ్లమూడి ఉమ, మండల కార్యదర్శి చెరకు మల్లి కుటుంబరావు, బేగ్ రోషన్,బిఆర్ఎస్ నాయకులు పాసంగులపాటి శ్రీనివాసరావు, దుగ్గిన్ని శ్రీనివాసరావు, సోసైటి డైరెక్టర్స్ సంక్రాంతి నర్సయ్య,రావుల వెంకయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు మిద్దె రామారావు, ఎస్ కె అఫ్జల్ పాల్గొన్నారు

# విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు..

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిసిబి మాజీ చైర్మన్ కొత్వాలలిమ**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ రోడ్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందన మహోత్సవంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సూరిశెట్టి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సూరిశెట్టి గత 42 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేసి రాష్ట్ర, జిల్లా స్థాయి సేవా పతకాలు అందుకున్నారన్నారు. వివిధ హోదాలలో పోలీస్ సంఘం లో 25 సంవత్సరాలు పనిచేసి మన్ననలు పొందారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి



మహేష్, ఉండేటి శాంతివర్ధన్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 09/అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. కొన్ని పాఠశాలలు తమ పాఠశాల పేరు చివరన తోకలను తగిలించుకున్నారని, వాటిని వెంటనే తొలగించాలని, అదేవిధంగా కొందరు సీబీఎస్ఈ కర్రీక్యూలం పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు.

అలాంటి బోర్డులను వెంటనే తొలగించాలని, అనుమతులు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో సీబీఎస్ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు 11 మాత్రమే ఉన్నాయన్నారు. అందులో భారతీయ విద్యా భవన్, మహేష్ విద్యాలయం, గ్రీన్ విచ్ అకాడమీ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్, సోలిటేర్ స్కూల్, బ్రిగేడ్ హై స్కూల్, ఎడిఫై స్కూల్, గేట్ వే, లోటర్ నేషనల్ స్కూల్, ఓలివ్ మౌంట్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలకు అనుమతులున్నాయన్నారు. మిగిలిన పాఠశాలలు అన్నీ కూడా స్టేట్ సిలబస్ సంబంధించినటువంటి పాఠశాలలు కాబట్టి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. అదేవిధంగా ఏ పాఠశాలలో కూడా స్టేషనరీ ఐటమ్స్ ఏవి కూడా అమ్మడానికి వీల్లేదని హెచ్చరించారు.

# కొత్త రేషన్ కార్డుల హామీని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం


**మండిపడ్డ బీజేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 09/అక్షరం న్యూస్ :
రేషన్ షాపులో సన్నబియ్యం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పాలకులు కొత్త రేషన్ కార్డులను ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ ప్రశ్నించారు. తెలంగాణలో సన్నబియ్యం పేరుతో పీఆర్ స్టంట్స్ చేస్తూ కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తునప్పటికీ ఇంతవరకు ఎన్ని కొత్త రేషన్ కార్డులు జారీ చేశారని మండిపడ్డారు. ఇదే కాకుండా గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అబద్దపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. సాక్షాత్తు ఇప్పటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా రేషన్ కార్డులు జారీ పంపిణీలో పాల్గొన్నారని తెలిపారు. నేడు వారు కూడా ఇలా అబద్దాలు చెప్పడం తగదన్నారు. ప్రతి లబ్దిదారునికి 4 కిలోల రేషన్ బియ్యం నుంచి 6 కిలోలకు పెంచిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. ఇప్పటికైనా అబద్దపు పీఆర్ స్టంట్స్ పక్కనబెట్టి కొత్త రేషన్ కార్డులు జాప్యం లేకుండా లబ్ధిదారులకు ఇవ్వాలని, లేదంటే బీఆర్ఎస్ తరపున పోరాడుతామని హెచ్చరించారు.

## శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి (గుట్ట) దేవాలయంలో వైభవంగా 16 రోజుల పండుగ..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)
పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో (గుట్ట)
శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణం అనంతరం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయం పూజారులు తోలేటి నగేష్ కుమార్, ఆరుట్ల ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో పుష్పాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు.పూజారులు పట్టు కండువాతో కొత్వాల ను సత్కరించి, ఆశీర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమాల్లో లికమిటీ సభ్యులు కందుకూరి రామకృష్ణ, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణ్, బండి అంబేద్కర్, ధర్మపురి రాము, కంఠాల వెంకన్న, పసుమర్తి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 9 అక్షరం న్యూస్‌బీ
పెద్దపల్లి మండలం లోని ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని జంపయ్య( 46) గీతా కార్మికుడు బుధవారం రోజున తాటి చెట్టు పై నుండి కిందపడి తలకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలై అస్వస్థకు గురి అయిన బాలసాని జంపాయను ముత్తారం కల్లు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగల శ్రీనివాస్ ఇతర సభ్యులు కలిసి హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజలకు మంచినీటిని అందించడమే ప్రధాన ఎజెండా

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 09/అక్షరం న్యూస్ :
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు నీటిని అందించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పీఎస్టీ కాలనీలో హెచ్ఎం డబ్ల్యూఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలం నీటి ఎద్దడిని ఎదుర్కోవడమే లక్ష్యంగా చేసుకున్నామన్నారు. క్యాన్ నెంబర్ కలిగిన ప్రతి ఇంటికి రూ.500 లకే 5000 లీటర్ల నీటి ట్యాంకర్ సరఫరా చేసే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఈ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని చేరువ చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని వివరించారు. వేసవిలో ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, మాజీ కార్పొరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్, మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, ఖాజా, శ్రీనాథ్ రెడ్డి, నాయకులు సంగారెడ్డి, సురేష్ గౌడ్, నదీమ్, సుమన్, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మని దీపాలు..

**మండల స్పెషల్ ఆఫీసర్ దానసరి పుల్లయ్య**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9 (అక్షరంన్యూస్)
ఆడపిల్లలే ఇంటికి మని దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులకు సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని డి ఏ ఓ ధనసరి పుల్లయ్య అన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బచ్చోడు గ్రామంలో బేటి బచావో బేటి పడావో (మా ఇంటి మణిదీపం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుర్ర నవీన్ అశ్విని దంపతులకు ఇటీవల పండంటి ఆడపిల్ల జన్మించింది ఈ సందర్భంగా ప్రోత్సాహకంగా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో మహిళల పాత్రను వివరిస్తూ మహిళ అన్ని రంగాలలో రాణించడమే కాక ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని ఆరోగ్యకరమైన సమాజ అభివృద్ధికి పునాది మహిళలే అని అన్నారు. స్త్రీలను గౌరవిస్తూ స వివక్ష లేకుండా అన్ని రంగాల్లో మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని, నేటి సమాజంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ధనసరి పుల్లయ్య ఎంపీడీవో షేక్ సిలర్ సాహెబ్ ఏవో నారెడ్డి సీతారాం రెడ్డి ఎ సిడిపిఓ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 9( అక్షరంన్యూస్)అప్పటి పిసిసి అధ్యక్షులు కే కేశవరావు ,ప్రస్తుత వర్క్ బోర్డ్ చైర్మన్, అప్పటి. ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు అజ్మతుల్లా హుస్సేని తో పాటు ఎన్ ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.**



# మోడల్ స్కూల్ లో సైబర్ నేరగాళ్లపై అవగాహన

మద్నూర్ / ఏప్రిల్ 09 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని మోడల్ పాఠశాల లో పోలీస్ బృందం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ వెంకట్ నర్సా గౌడ్ తెలిపారు. బుధవారం రోజున పోలీస్ కళ బృందం సభ్యులు జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశాలు అనుసరంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు సైబర్ మోసలు ఏవిధంగా చేయడం మూలంగా ప్రజలు ఏ విధంగా మోసపోవడం జరుగుతుంది అనే అంశాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అండ్రాయిడ్ ఫోన్ల ద్వారా అధిక మోసం కలుగడం వలన ఫోన్లను ఎక్కువగా వాడకుండా ఎలాంటి లింకులను ఓపెన్ చేయారదని తెలిపారు. విద్యార్థిన్నిలకు షిటీమ్ పై అవగాహన కల్పించి విద్యార్థిన్నిలకు తెలియ జేశారు. ఆకాథాయిలా నుండి ఎలాంటి ఇబ్బందులు కలిగిన షిటీమ్ ఫోన్ నంబర్ 8712686094 , సైబర్ నేరానికి గుర్రైన వారు తక్షణమే 1930 కు కాల్ చేయాలని కోరారు. వేసవి సెలవులు వస్తున్న సందర్భంలో విద్యార్థులు వడ దెబ్బకు గురికాకుండా ఇంటి నుండి బయటకు రాకూడదని తెలిపారు. ఊర్లో ఉన్నటువంటి చెరువులు, కుంటాల వద్దకు ఈత సరదా కోసం వెళ్ళవద్దని తెలిపారు. చిన్న పిల్లలు మైనార్లు మోటార్ సైకిల్ లకు దూరంగా ఉండాలని కోరారు. మైనార్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని కోరారు. మంచి అలవాట్లు ఏర్పార్చుకొని ఆదర్శంగా ఏర్పడాలని కోరారు.కుటుంబ సభ్యులతో, బందు మిత్రులతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో పోలీస్ కళ బృందం సభ్యులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం సభ్యులు, విద్యార్థులు, విద్యార్థినియులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో

**22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్**



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

## వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్‌ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి–టైనట్లు– టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు– టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు– సమాచారం.




# చిత్రోదయం

## అవును..నేను ఒంటరినే: తమన్నా



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు– ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.



# క్రీడోదయం

## రిటైర్మెంట్ పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

**ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ**

ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.

## మ్యాక్స్ వెల్ కు జరిమానా..

పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ డేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609